MAHANAGAR DINAPATRIKA

మహానగర్

విజయవాడ | సంపుటి : 10 | సంచిక : 270 | పేజీలు : 8 | శనివారం 19 సెప్టెంబర్ 2026 | వెల : 6-00



భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా

ప్రజా రవాణా వ్యవస్థ

రాజధాని అమరావతిలో మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రణాళిక

నూతన అసెంబ్లీ భవనంపై ఎత్తైన స్పియర్ నిర్మాణానికి ఆమోదం

రెండో దశలో ఎకరం కంటే తక్కువున్న రైతులకు యాన్యుటీ

సీఎం చంద్రబాబు అధ్యక్షతన 66వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం



అమరావతి, మహానగర్

అమరావతి రాజధాని పరిధిలో ప్రజా రవాణా కోసం మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రణాళికను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. విజయవాడ, గుంటూరు సహా సమీప ప్రాంతాలను అనుసంధానిస్తూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రజా రవాణా వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో సీఎం అధ్యక్షతన జరిగిన 66వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పలు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. రాజధానిలో నూతనంగా నిర్మించే అసెంబ్లీ భవనంపై 250 మీటర్ల ఎత్తైన స్పియర్ టవర్‌తో పాటు లిఫ్ట్‌ల నిర్మాణానికి రూ.661 కోట్ల వ్యయంతో ఆమోదం తెలిపారు. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో ఎల్పీఎస్ జోన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.1,548 కోట్లతో టెండర్లు పిలిచేందుకు అథారిటీ అనుమతించింది. హోటళ్లు, పాఠశాలలకు భూముల కేటాయింపుపై మంత్రుల కమిటీ చేసిన సిఫార్సులకు ఆమోదం తెలిపారు. రెండో దశ పూలింగ్‌లో ఎకరం కంటే తక్కువ కమతం ఉన్న రైతులకు యాన్యుటీ చెల్లింపునకు అంగీకరించారు. అసెంబ్లీ భవనంలో - మిగతా2లో

ఓటు చోరీ.. అధికారం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ



- ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- టీఎంసీ పార్టీ గుర్తును వాడొద్దని మమతా బెనర్జీ వర్గాన్ని ఆదేశించిన ఈసీ
- తీవ్రంగా ఖండించిన రాహుల్ గాంధీ
- "మొదట శివసేన, ఆ తర్వాత ఎన్‌సీపీ, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్.

5

పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాటాడుతుంది



- ఇస్లామాబాద్ చేసిన ఆరోపణలను ఖండించిన భారత్
- పాక్ నౌక ప్రమాదకర రీతిలో దూసుకురావడం వల్లే ప్రమాదం జరిగిందన్న విదేశాంగ శాఖ
- 1991 ద్వైపాక్షిక ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించిందని వ్యాఖ్య

నందిగ్రామ్ ఉపఎన్నికల్లో దీదీకి షాక్

- బరిలో నుంచి తప్పుకున్న అభ్యర్థి
- కాంగ్రెస్‌కు మద్దతు
- బంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం
- నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో నుంచి తప్పుకున్న మమతా వర్గం అభ్యర్థి
- నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి ఒక్క రోజు ముందు నామినేషన్ ఉపసంహరణ

5



నీట్ సంస్కరణలపై నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదిక

- సుప్రీంకోర్టుకు చెప్పిన కేంద్రం
- ఇస్రో మాజీ చైర్మన్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని గత కమిటీ సభ్యులతోనూ నిలేకని ప్యానెల్ విస్తృతంగా చర్చలు

5





మోదీకి యూఏఈ అధ్యక్షుడు ఫోన్

- బర్త్‌డే విషెస్ చెప్పి పశ్చిమాసియా పరిణామాలపై చర్చ!
- ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టిన రోజు సందర్భంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యూఏఈ అధ్యక్షుడు
- పశ్చిమాసియా పరిణామాలు సహా ఇతర అంశాలపై ఇరువురు నేతల చర్చ

5

పోర్టు ఆధారిత అభివృద్ధిపై

ప్రత్యేక దృష్టి

- ఒకేసారి 28 ప్రాజెక్టులు.. 20,000 ఉద్యోగాలు
- రూ.22,177 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 19,739 మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు
- ఏపీని హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం



అమరావతి, మహానగర్

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.22,177.84 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 19,739 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన, ఐటీ, ఆహార శుద్ధి, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన ఈ ప్రతిపాదనలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు రెండు ప్రధాన లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని దేశంలోనే కీలకమైన హార్డ్‌వేర్ తయారీ కేంద్రంగా (హబ్) - మిగతా3లో

డిజిటల్ వ్యవసాయంలో దేశానికే దిక్సూచిగా ఏపీ



- 52.08 లక్షల మంది రైతులకు ఫార్మర్ ఐడిలు
- 80 శాతం రాయితీపై కంటింజెన్సీ విత్తనాలకు రూ.200 కోట్లు
- పంటల బీమాకు 44 లక్షల దరఖాస్తులు.. రూ.16 వేల కోట్ల బీమా రక్షణ

అమరావతి, మహానగర్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాంకేతికతను రైతుకు చేరువ చేస్తూ, సాగు వ్యయాన్ని తగ్గించి, రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలు అమలు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురవుతున్నప్పటికీ రైతులకు అండగా నిలుస్తూ డిజిటల్ వ్యవసాయం, పప్పుధాన్యాల స్వయం సమృద్ధి, ఎరువుల పారదర్శక పంపిణీ, పంటల బీమా, మార్కెటింగ్ రంగాల్లో రాష్ట్రాన్ని ముందంజలో నిలుపుతున్నామన్నారు. హైదరాబాద్ లో - మిగతా3లో

మహానగర్

డిజిటల్ వ్యవసాయంలో దేశానికే దిక్సూచిగా ఏపీ



-మొదటిపేజీ తరువాయి

సౌత్ స్టేట్స్ వ్యవసాయ మంత్రుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన సాంకేతిక సంస్కరణలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారానికి, ముఖ్యంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు.

డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌లో భాగంగా అగ్రిస్టాక్ అమల్లో ఆంధ్రప్రదేశ్ వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 60 లక్షల ?కవీ--ఓఐ అచీ లబ్ధిదారుల్లో 52.08 లక్షల మందికి ఉ్చటర్ఫుట ఐఈలు సష్టించి 86.8 శాతం ప్రగతి సాధించామన్నారు. ఖరీఫ్--2026లో డిజిటల్ పంటల సర్వే ద్వారా సుమారు 68 లక్షల మంది రైతులకు చెందిన 97 లక్షల ఎకరాల పంట విస్తీర్ణాన్ని నమోదు చేశామని తెలిపారు. ఈ డేటాను పంట విస్తీర్ణం, దిగుబడి అంచనాలకు వినియోగిస్తున్నామని, అగ్రిస్టాక్‌ను ఎరువుల పంపిణీ, వీ?క కొనుగోళ్లు, ఉత్పత్తి అంచనాలు, ?కవీఊఢ్ధతో అనుసంధానం చేస్తున్నామని వివరించారు.

సమగ్ర డిజిటల్ వ్యవసాయ వ్యవస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కొనసాగించాలని మంత్రి కోరారు. భూ రికార్డుల అనుసంధానంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని, జియో--రిఫరెన్స్ చేసిన గ్రామ పటాల ధ్రువీకరణను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అగ్రిస్టాక్ ఆధారిత కొనుగోళ్లు, పంటల బీమా తదితర సేవల కోసం వివిధ శాఖల మధ్య డేటా అనుసంధానాన్ని మరింత సులభతరం చేయాలని కోరారు. ఎల్‌నినో పరిస్థితులు ఉన్నప్పటికీ పప్పుధాన్యాల సాగులో రాష్ట్రం దాదాపు 99 శాతం లక్ష్యాన్ని సాధించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. సాధారణ సాగు విస్తీర్ణం సుమారు 3.4 లక్షల హెక్టార్లు కాగా కంది, మినుము, పెసర పంటల్లో కొన్ని లక్ష్యాలను మించి సాగు నమోదైందన్నారు. పప్పుధాన్యాల ఆత్మనిర్భరత మిషన్ కింద కంది, మినుముల 100 శాతం కొనుగోలుకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. స్వల్పకాలిక, కరువును తట్టుకునే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పశుగ్రాస పంటలను ప్రోత్సహిస్తున్నామని, అవసరమైన పంటలకు ప్రభుత్వపరంగా బైబ్యాక్ భరోసా కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పంటల బీమా నమోదును ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టడంతో రైతుల నుంచి భారీ స్పందన లభించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. మొత్తం 44 లక్షల దరఖాస్తులు అందగా, వీరిలో 18.83 లక్షల మంది రుణ రైతులు, సుమారు 26 లక్షల మంది రుణేతర రైతులు ఉన్నారని చెప్పారు. గత ఏడాది సుమారు 2 లక్షలుగా ఉన్న రుణేతర రైతుల నమోదు ఈ ఏడాది 26 లక్షలకు పెరగడం విశేషమన్నారు. సుమారు 17 లక్షల హెక్టార్లకు దాదాపు రూ.16 వేల కోట్ల బీమా రక్షణ కల్పించామని, మొత్తం ప్రీమియం సుమారు రూ.630 కోట్లు కాగా రైతుల వాటా దాదాపు రూ.270 కోట్లుగా ఉందని వివరించారు.

చవితి పందిళ్లకు కోగంటి సత్యనారాయణ విరాళాలు



విజయవాడ, మహానగర్

సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని దుర్గాపురం, బావాజీపేట, సింగ్‌నగర్, డాబా కోట్లు సెంటర్, పాయకాపురం, ఆంధ్రప్రభ కాలనీ, రాజీవ్‌నగర్, కండ్రిక, ప్రకాశ్‌నగర్, వాంబే కాలనీ, సీతారాంపురం జంక్షన్ తదితర ప్రాంతాల్లోని పలు వినాయక చవితి పందిళ్లను ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ సందర్శించారు. ఆయా పందిళ్లలో కొలువుదీరిన వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాల నిర్వహణకు నిర్వాహకులకు మొత్తం రూ.8 లక్షల విలువైన నగదు లేదా బియ్యాన్ని విరాళంగా అందజేశారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించిన కోగంటి సత్యనారాయణ, అన్న సమారాధన కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని పందిళ్ల నిర్వాహకులు, భక్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రజా రవాణా వ్యవస్థ

-మొదటిపేజీ తరువాయి

వ్యూపాయింట్ ఏర్పాటు చేసే అంశంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ప్రజాస్వామ్యానికి అత్యున్నత వేదికైన అసెంబ్లీ భవనంలో ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా స్పియర్ నిర్మాణం ఉండాలని అన్నారు. రాజధానిలో నిర్మిస్తున్న అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్లతో పాటు క్వాంటం టవర్స్, బిట్స్ పిలానీ వంటి భవనాలు కూడా ప్రత్యేక కట్టడాలుగా ఉండాలని స్పష్టం చేశారు. అమరావతిలో 50 శాతం సస్టెయినబుల్ గ్రీన్ కవర్, బయోడైవర్సిటీ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఏడీసీ అధికారులను ఆదేశించారు. పచ్చదనంతో పాటు పుష్పజాతులకు చెందిన మొక్కలు నాటాలని, రాజధానిలోని కొండలు, నీటి వనరులను అత్యుత్తమ ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు బ్లూప్రింట్ సిద్ధం చేయాలని సూచించారు. అమరావతి నగరం పేరును దేశవిదేశాల్లో మార్మోగేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సీఎం అన్నారు. లద్దాఖ్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లిన ఓ బైకర్‌ను ఓ బాలుడు 'అమరావతి నుంచి వచ్చారా?' అని అడిగిన ఘటనను ప్రస్తావిస్తూ అమరావతి పేరు ప్రజల్లోకి వెళ్లిందనడానికి ఇది ఉదాహరణగా పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు లేని నగరం, బ్లూ-గ్రీన్, డీప్‌టెక్, గ్రీన్ ఎనర్జీ తదితర ఐదు అంశాలను థీమ్‌లుగా తీసుకుని అమరావతిని దేశ, విదేశాల్లో ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి పౌరుడూ 'ఇది నా నగరం' అని భావించేలా అమరావతి పేరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాజధాని నగర నిర్వహణకు భవిష్యత్ రెవెన్యూ మోడళ్లపై దృష్టి సారించి కమిటీతో అధ్యయనం చేయించాలని ఆదేశించారు. విజయవాడ-గుంటూరు-మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్లను కలిపి అమరావతి మెగా సిటీగా అభివృద్ధి చెందుతుందని, సెల్ఫ్ ఫైనాన్సింగ్ సిటీగా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ సాయి ప్రసాద్, పురపాలక, ఆర్థిక, ఐ అండ్ ఐ, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

పోర్టు ఆధారిత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

తీర్చిదిద్దడంతో పాటు, తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థను (ఎకో సిస్టమ్) నిర్మించాలని ఆదేశించారు. సెమీ కండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి ఎలక్ట్రానిక్స్ హబ్‌లలో పరిశోధన, డిజైన్, తయారీతో కూడిన పూర్తిస్థాయి ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ రంగాల్లో పెట్టుబడుల కోసం తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

నైపుణ్యాభివృద్ధి, ఎగుమతులే లక్ష్యం

రాష్ట్రంలోని యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 10వ తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు స్కిల్ మ్యాపింగ్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. శ్రీసిటీ వంటి పారిశ్రామిక కేంద్రాల వల్ల తిరుపతి జిల్లా ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో, తూర్పుగోదావరి 12వ స్థానంలో నిలిచాయని, వీటిని టాప్-5కి తీసుకురావడమే లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు 'వన్ ఫ్యామిలీ--వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వీటితో పాటు రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఆమోదం పొందిన ప్రాజెక్టులను కేవలం ఆరు నెలల వ్యవధిలో ప్రారంభించేలా పర్యవేక్షించాలని అధికారులకు గడువు విధించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి. నారాయణ, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఎస్ఐపీబీ ఆమోదం పొందిన 28 ప్రాజెక్టుల పూర్తి వివరాలు:

1.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- కడప జిల్లా -- రూ.950 కోట్ల పెట్టుబడి -- 90 ఉద్యోగాలు.

2.సాయి బయోఎనర్జీ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ లిమిటెడ్ -- నంద్యాల జిల్లా -- రూ.168.56 కోట్లు -- 600 ఉద్యోగాలు.

3.ఎం. వెంకటరావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వీఎ=టెర్రావాంట్ జీఎ) -- శ్రీ సత్యసాయి జిల్లా -- రూ.3,078 కోట్లు -- 1,300 ఉద్యోగాలు.

4.రిజాల్వెన్ టూ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ -- కర్నూలు -- రూ.980 కోట్లు -- 250 ఉద్యోగాలు.

5.ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ -- విశాఖపట్నం -- రూ.100 కోట్లు -- 2,400 ఉద్యోగాలు.

6.డెలాయిట్ -- విశాఖపట్నం -- రూ.43.75 కోట్లు -- 2,500 ఉద్యోగాలు.

7.ఫోటాన్‌కోర్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.9 కోట్లు -- 45 ఉద్యోగాలు.

8.వెరిడాటా హెల్త్ ఇంక్. -- అమరావతి -- రూ.4.5 కోట్లు -- 50 ఉద్యోగాలు.

9.క్వాన్‌ప్లుయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.5 కోట్లు -- 30 ఉద్యోగాలు.

10. ట్రైక్వాంటా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.35 కోట్లు -- 175 ఉద్యోగాలు.

11. క్వాంటమ్ కోడాన్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.167 కోట్లు -- 126 ఉద్యోగాలు.

12. శ్రిష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.100 కోట్లు -- 110 ఉద్యోగాలు.

13. ఆరోహక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.62 కోట్లు -- 300 ఉద్యోగాలు.

14. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ -- మచిలీపట్నం -- రూ.8,000 కోట్లు -- 8,000 ఉద్యోగాలు (3,000 ప్రత్యక్ష, 5,000 పరోక్ష).

15. మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ -- పల్నాడు -- రూ.3,000 కోట్లు -- 2,000 ఉద్యోగాలు.

16. క్యాటర్‌పిల్లర్ ఇంక్. -- శ్రీసిటీ, తిరుపతి -- రూ.150 కోట్లు -- 80 ఉద్యోగాలు.

17. ఎంఏఎఫ్ క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ -- కుప్పం, చిత్తూరు -- రూ.215 కోట్లు -- 2,560 ఉద్యోగాలు.

18. దాల్మియా సిమెంట్ -- కడప -- రూ.395.23 కోట్లు.

19. అగర్వాల్ ఫౌండ్రీస్ -- నెల్లూరు -- రూ.549 కోట్లు -- 245 ఉద్యోగాలు.

20. శ్రీ వైభవ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ -- నెల్లూరు -- రూ.222.63 కోట్లు -- 300 ఉద్యోగాలు.

21. శ్రీ వసుధ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- అనంతపురం -- రూ.254.06 కోట్లు -- 350 ఉద్యోగాలు.

22. రావోక్స్ అగ్రిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -- చిత్తూరు -- రూ.1,388.14 కోట్లు -- 1,000 ఉద్యోగాలు.

23. కెల్లాగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -- శ్రీ సిటీ, సత్యవేడు -- రూ.211.70 కోట్లు -- 30 ఉద్యోగాలు.

24. ఎపిటోమ్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ -- నెల్లూరు -- రూ.530.65 కోట్లు -- 238 ఉద్యోగాలు.

25. హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ -- విజయనగరం, తిరుపతి -- రూ.1,127 కోట్లు -- 195 ఉద్యోగాలు.


26. గ్రాండ్ తిరుపతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- తిరుపతి -- రూ.188.11 కోట్లు -- 851 ఉద్యోగాలు.

27. సదరన్ గ్లోబ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ -- అమరావతి -- రూ.167 కోట్లు -- 600 ఉద్యోగాలు.

28. జేఎల్ అసోసియేట్స్ -- కడప -- రూ.53.25 కోట్లు -- 314 ఉద్యోగాలు.

'యారీకి నయీ వైబ్'తో మెక్‌డొవెల్స్ సోడా కొత్త ప్రచారం

విజయవాడ



హౌస్ ఆఫ్ మెక్‌డొవెల్స్ సోడా తన చిరకాల బ్రాండ్ అంబాసిడర్ విజయ్ దేవరకొండతో కలిసి 'యారీ కీ నయీ వైబ్' పేరుతో తాజా ప్రచారాన్ని ఆవిష్కరించింది. స్నేహంతో బ్రాండ్‌కు ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని కొనసాగిస్తూ, నేటి తరం స్నేహాన్ని అనుభవించే విధానంలో వస్తున్న మార్పును ఈ ప్రచారం ప్రతిబింబిస్తుందని సంస్థ తెలిపింది. కేవలం కలిసి సమయం గడపడం కాకుండా, ప్రతి కలయికను ప్రత్యేకమైన అనుభవంగా, గుర్తుండిపోయే జ్ఞాపకంగా మార్చుకోవడమే ప్రచారం ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. ఆకస్మికత, పంచుకున్న అనుభవాలు, కొత్తగా ఏదైనా చేయాలనే ఆసక్తి నేటి స్నేహాలకు ప్రతీకలుగా మారాయని సంస్థ వివరించింది. విజయ్ దేవరకొండ, అతని స్నేహితులతో రూపొందించిన కొత్త బ్రాండ్ ఫిల్మ్‌లో సాధారణంగా ప్రారంభమైన ఒక ప్లాన్ ఊహించని మలుపు తిరగడం, మెక్‌డొవెల్స్ సోడా క్యాన్ ట్విస్ట్ కొత్త అనుభవాలకు ఉత్ప్రేరకంగా మారడం చూపించారు. ప్రసిద్ధ 'ఆవో ట్విస్ట్ కరేయిన్' నినాదానికి సమకాలీన రూపాన్ని ఈ చిత్రంలో అందించారు. ఈ సందర్భంగా బ్రాండ్ విజువల్ ఐడెంటిటీలోనూ మార్పులు చేపట్టినట్లు సంస్థ తెలిపింది. కొత్తగా రూపొందించిన క్యాన్‌కు ప్రీమియం రూపంతో పాటు నారింజ, టీల్, వెండి రంగుల సమ్మేళనాన్ని అందించింది. డయాజియో ఇండియా వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్, కేటగరీ హెడ్ ఆనందితా దత్తా మాట్లాడుతూ, స్నేహం హౌస్ ఆఫ్ మెక్‌డొవెల్స్ సోడాకు ఎప్పటికీ ప్రధాన విలువగా ఉంటుందని, నేటి స్నేహబంధాల్లో అనుభవాలు, జ్ఞాపకాలకు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని ప్రచారం ద్వారా ప్రతిబింబిస్తున్నామని తెలిపారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ స్నేహితులతో గడిపే చిన్న క్షణాలే పెద్ద జ్ఞాపకాలుగా మారుతాయని, 'యారీ కీ నయీ వైబ్' ఆ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని అన్నారు. సాచి అండ్ సాచి ఇండియా చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ కార్తీక్ స్మెటాసెక్ మాట్లాడుతూ బ్రాండ్ పునరావిష్కరణను ఈ ప్రచారం ప్రతిబింబిస్తుందని తెలిపారు.

వైద్యుల కోసం 'ఓజోన్ షీల్డ్'



హైదరాబాద్, మహానగర్

వైద్యుల భద్రత, సంక్షేమం కోసం ఓజోన్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ 'ఓజోన్ షీల్డ్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. వైద్యులపై దాడులు, వేధింపులు, ఆధారరహిత న్యాయ కేసుల నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంస్థ తెలిపింది. పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ కిరణ్ బేడీ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 1,500 మందికి పైగా ఆరోగ్య కార్యకర్తలపై ఎయిమ్స్, సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి, వీఎంఎంసీ నిపుణులు నిర్వహించిన సర్వేలో 78.4 శాతం మంది విధుల్లో బెదిరింపులు ఎదుర్కొన్నట్లు, 58.2 శాతం మంది పని ప్రదేశంలో సురక్షితంగా లేమని భావిస్తున్నట్లు వెల్లడైందని సంస్థ పేర్కొంది. ఓజోన్ ఫార్మాస్యూటికల్స్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ సుభాష్ సెహగల్ మాట్లాడుతూ హింస, అనవసర న్యాయ వేధింపులకు గురయ్యే వైద్యులకు అండగా నిలవడం తమ బాధ్యతని, వైద్యులను రక్షించడమే 'ఓజోన్ షీల్డ్' లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బెదిరింపులు, దాడుల సమయంలో వ్యక్తిగత భద్రతా సహాయం, వైద్య-న్యాయ సమస్యలకు న్యాయ సహాయం, కౌన్సెలింగ్ ద్వారా భావోద్వేగ మద్దతు అందించనున్నారు. డాక్టర్ కిరణ్ బేడీ మాట్లాడుతూ వైద్యుల న్యాయపరమైన, సామాజిక హక్కుల పరిరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. తొలుత స్త్రీ వైద్యులతో ప్రారంభించి అనంతరం ఇతర వైద్య విభాగాలకు విస్తరించనున్నారు. వైద్యులు వాట్సాప్ చాట్‌బాట్ ద్వారా వివరాలు నమోదు చేసుకుంటే స్థానిక ఓజోన్ బృందం వారిని సంప్రదిస్తుందని సంస్థ తెలిపింది. వైద్యుల సేవలను సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరంపై అవగాహన కల్పించడం కూడా కార్యక్రమం లక్ష్యమని పేర్కొంది.

ఆర్. మాధవన్‌తో ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బీ 'నథింగ్ స్మాల్ అబౌట్ అజ్' ప్రచారం

విజయవాడ



'స్మాల్' అనే పదంపై కస్టమర్లలో ఉన్న అభిప్రాయాలను మార్చడంతో పాటు, తమ విస్తృత స్థాయి కార్యకలాపాలను తెలియజేసే ఉద్దేశంతో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 'నథింగ్ స్మాల్ అబౌట్ అజ్' పేరుతో కొత్త బ్రాండ్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రముఖ నటుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆర్. మాధవన్‌ను ప్రచారకర్తగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 800కు పైగా శాఖల ద్వారా కోటికి పైగా కస్టమర్లకు బ్యాంక్ సేవలు అందిస్తోంది. సాధారణంగా 'స్మాల్' ఫైనాన్స్ బ్యాంక్ అంటే చిన్న ఆర్థిక అవసరాలకు మాత్రమే సేవలు అందిస్తుందని, పరిమిత స్థాయిలో బ్యాంకింగ్ ఉత్పత్తులు, కార్యకలాపాలు ఉంటాయని భావించే అవకాశం ఉందని, ఈ అభిప్రాయాన్ని మార్చడమే ప్రచార లక్ష్యమని సంస్థ తెలిపింది. సేవింగ్స్, డిపాజిట్లు, బిజినెస్ బ్యాంకింగ్, ఫారెక్స్, ఎన్నారై సేవలతో పాటు ఇన్వెస్ట్‌మెంట్, వెల్త్ సొల్యూషన్స్‌ను అందిస్తున్నట్లు పేర్కొంది. వివిధ వర్గాల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా రూ.6,000 నుంచి రూ.250 కోట్ల వరకు రుణ సదుపాయాలను అందిస్తున్నట్లు తెలిపింది. ఈ ప్రచారంపై ఆర్. మాధవన్ మాట్లాడుతూ, ఉజ్జీవన్ కార్యకలాపాలు చిన్న స్థాయిలో లేవని, బ్యాంకు గురించి ప్రజలు మరింత తెలుసుకోవాల్సి ఉందన్నారు. టీవీ, ప్రింట్, డిజిటల్, ఓటీటీ, సీటీవీ, అవుట్‌డోర్, సోషల్ మీడియా, శాఖల ద్వారా ప్రచారం నిర్వహించనున్నారు.

అమరావతి ఎకనమిక్ రీజియన్‌తో సరికొత్త పారిశ్రామిక స్వరూపం

- ఏఈఆర్‌లో ఎన్‌టీఆర్ జిల్లా భాగం కావడం గర్వకారణం
- అన్ని రంగాల్లో సామర్థ్యాల సద్వినియోగం అత్యంత కీలకం
- క్లస్టర్ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి
- ప్రత్యేక వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, మహానగర్

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అమరావతి ఎకనమిక్ రీజియన్ (ఏఈఆర్)తో సరికొత్త ఊపు రానుందని.. పారిశ్రామిక రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అమరావతి ఎకనమిక్ రీజియన్‌లో ఎన్‌టీఆర్ జిల్లా భాగం కావడం జిల్లాకు గర్వకారణమని, ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలను మరింత పెంపొందించే దిశగా సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నవ్య రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా, దానిచుట్టూ ఉన్న జిల్లాలను అనుసంధానిస్తూ అమరావతి ఎకనామిక్ రీజియన్ పేరుతో భారీ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన ప్రణాళికల రూపకల్పనలో భాగంగా మేధోమథన చర్చలు, వర్క్‌షాప్‌లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏఈఆర్ ప్రణాళికపై జిల్లాస్థాయి భాగస్వామ్య పక్షాలతో వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, సమన్వయ శాఖల అధికారులు హాజరుగా కాగా పీడబ్ల్యూసీ ప్రతినిధి బినయ్ సోరెంగ్.. వికసిత్ భారత్ 2047 తొమ్మిది పిల్లర్స్‌తో పాటు స్వర్ణాంధ్ర విజన్‌లోని శూన్య పేదరికం, నైపుణ్యాభివృద్ధి, అగ్రీ టెక్, డీప్ టెక్ తదితర పది సూత్రాలను వివరించారు. అదే విధంగా జిల్లాలో ఆర్థిక వృద్ధికి ఉన్న కీలక అవకాశాలను వివరించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలు వంటి సంప్రదాయ రంగాలతో పాటు ఐటీ, ఐటీఈఎస్, డిజిటల్ సేవలు వంటి సన్‌రైజ్ రంగాల్లోనూ అధిక వృద్ధికి అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం, రవాణా, వాణిజ్యం, పర్యాటకం తదితర రంగాల్లో ఉన్న అవకాశాలను గుర్తించి, పరస్పర అనుసంధానంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ప్రాంతానికి ఉన్న ప్రత్యేకతలు, వనరులు, నైపుణ్యాలు, మౌలిక వసతులను గుర్తించి వాటికి అనుగుణంగా క్లస్టర్ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి చేపట్టడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని.. ఈ దిశగా ఇప్పటికే దృష్టిసారించినట్లు వివరించారు. స్థానికంగా లభించే వనరులకు విలువను జోడించే పరిశ్రమలను ప్రోత్సహించడం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అవసరమైన సహకారం అందించడం, యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిపెడుతున్నామని.. అమరావతి ఎకనమిక్ రీజియన్ ద్వారా ఏర్పడే అవకాశాలను జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, యువత, మహిళా పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకునేలా అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, ప్రైవేటు రంగ భాగస్వామ్యం, స్థానిక వనరుల సమర్థ వినియోగం ద్వారా సుస్థిరమైన, సమగ్ర ఆర్థిక వృద్ధికి బాటలు వేయవచ్చని తద్వారా ఏఈఆర్‌లో కీలక ప్రాంతంగా జిల్లాను నిలబెట్టవచ్చని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులతో పాటు పారిశ్రామిక అసోసియేషన్ల ప్రతినిధులు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఇవి రాష్ట్ర స్థాయిలో సమగ్ర ప్రణాళికల రూపకల్పనకు దోహదపడతాయి. కార్యక్రమంలో సీపీవో వై.శ్రీలత, వీఎంసీ చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి, వినోద్ (జేఆర్‌టీ టాటా ఇండస్ట్రియల్ ఎస్టేట్), రామచంద్రరావు, పార్థసారథి (ఎంఎస్ఎంఈ అసోసియేషన్), అల్ట్రాటెక్, సెంటిని, శ్రీ భరత్ ల్యాబ్స్ తదితర పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమాజంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకం - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, మహానగర్

ఒక క్షణాన్ని కెమెరాలో బంధించి, దాన్ని శాశ్వత జ్ఞాపకంగా నిలిపే శక్తి ఫొటోగ్రాఫర్లకు ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఒక క్షణాన్ని శాశ్వతంగా బంధించి ఆ క్షణంలోని భావోద్వేగాన్ని, సంఘటనను, చరిత్రను భావితరాలకు అందించే అద్భుతమైన కళ ఫొటోగ్రఫీ అని పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకం, యువత, పీ4, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, ఉత్తమ న్యూస్ పిక్చర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించగా మొత్తం 221 ఛాయాచిత్రాల ఎంట్రీలుగా రాగా. వాటిలో 27 ఉత్తమ ఛాయాచిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. వీరికి ఆగస్టు 19న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ అతిథులతో కలిసి నగదు బహుమతులు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. వ్యక్తిగత కారణాల వలన కార్యక్రమానికి హాజరై బహుమతులు అందుకోలేక పోయిన విజేతలకు పోటీల్లో పాల్గొన్నవారికి శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రకృతి వైపరీత్యాలు, సామాజిక పరిణామాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలను తమ కెమెరా కళ్లతో ప్రపంచానికి పరిచయం చేస్తున్న ఫొటో జర్నలిస్టుల సేవలు అభినందనీయమని తెలిపారు. వార్తా కథనానికి దృశ్యరూపాన్ని అందించడం ద్వారా ప్రజలకు విషయాన్ని మరింత స్పష్టంగా అర్థమయ్యేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని లక్ష్మీశ చెప్పారు. ఇలాంటి గొప్ప కళను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతిఒక్కరిపైనా ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఐపీఆర్వో కేవీ రమణరావు, డీపీఆర్వో టి నాగేశ్వరరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, ఫొటోగ్రఫీ పోటీల సమన్వయకర్త వీవీ ప్రసాద్, జ్యూరీ సభ్యులు సీనియర్ ఫోటో జర్నలిస్ట్ సీహెచ్ విజయ భాస్కర్, ఫొటో జర్నలిస్టులు కె వి.ఎస్ గిరి, జీవీ నారాయణ, టీవీ రమణ, ఎస్.నాగభూషణం, సీహెచ్. వెంకట్రామయ్య, ఎ. శ్రీనివాసమూర్తి , శ్రీనివాసరావు, శ్రీహరి తదితరులను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సత్కరించి ప్రశంసా పత్రాల ను అందజేశారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

చందర్లపాడు, నంబర్ వన్

ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఆదేశించారు. ప్రజా సమస్యలను కేవలం అర్జీల పరిష్కారంగా కాకుండా, భవిష్యత్తులో పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 'ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక తునికిపాటి ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వీకరించారు. ప్రతి నెలా ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి నాలుగు సార్లు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి అర్జీపై పకడ్బందీగా, పూర్తి స్థాయి విచారణ జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రధానంగా రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలు, పంచాయతీరాజ్ తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, అర్జీలో పేర్కొన్న అంశాలను సంబంధిత వ్యక్తులతో మాట్లాడి తెలుసుకున్న అనంతరం నిబంధనల మేరకు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, రెవెన్యూ, భూ సమస్యలు, పంచాయతీరాజ్ తదితర అంశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే 'ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో గడ్డిపాటి అనిల్ కుమార్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి. జ్యోతి, తహసీల్దార్ వాసిరెడ్డి రామకోటేశ్వరరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

'ఒక నెల -ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో నమోదైన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలి

క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి ప్రజలకు సత్వర న్యాయం అందించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ



మద్యం షాపుల లైసెన్స్ రెన్యూవల్‌కు విశేష స్పందన

1,970 షాపులు రెన్యూవల్‌కు ముందుకు.. 1,220 షాపుల నుంచి రూ.403.25 కోట్ల వసూళ్లు

అమరావతి, మహానగర్

రాష్ట్రంలో 2026--27 ఏడాదికి ఏ4 మద్యం షాపుల లైసెన్స్ రెన్యూవల్ ప్రక్రియకు మంచి స్పందన లభిస్తోంది. శుక్రవారం నాటికి రాష్ట్రంలోని 3,652 ఏ4 షాపుల్లో 1,970 షాపులు రెన్యూవల్‌కు ముందుకు రాగా, 1,220 షాపులు పూర్తి లేదా పాక్షికంగా చెల్లింపులు చేశాయి. వీటి నుంచి మొత్తం రూ.403.25 కోట్లు వసూలయ్యాయి. రెన్యూవల్‌కు గడువు సెప్టెంబర్ 21తో ముగియనుంది. రెన్యూవల్‌కు ముందుకు వచ్చిన షాపుల్లో 686 పూర్తిగా, 534 పాక్షికంగా చెల్లింపులు చేయడంతో 61.9 శాతం ఇప్పటికే చెల్లింపులు పూర్తయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెన్యూవల్‌కు ముందుకు వచ్చిన మొత్తం 30 షాపుల నుంచి చెల్లింపులు జరిగాయి. విశాఖపట్నం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో 85 శాతం, పశ్చిమగోదావరిలో 84 శాతం, తూర్పుగోదావరిలో 77 శాతం, ఏలూరులో 75.5 శాతం చెల్లింపులు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,682 షాపులు రెన్యూవల్‌కు ఆసక్తి చూపలేదు. మరో 750 షాపులు రెన్యూవల్‌కు ముందుకు వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చెల్లింపు చేయలేదు. వసూలైన రూ.403.25 కోట్లలో రెన్యూవల్ ఆర్ఈటీ, అప్లికేషన్ ఫీజు ద్వారా రూ.236.48 కోట్లు, వార్షిక ఆర్ఈటీ ద్వారా రూ.145.03 కోట్లు, పర్మిట్ రూమ్ ఆర్ఈటీ ద్వారా రూ.21.81 కోట్లు వచ్చినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

మొక్కలు నాటి సంరక్షించాలి..

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

- పచ్చదనంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ



చందర్లపాడు, మహానగర్

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, కాలుష్య నియంత్రణ, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ పిలుపునిచ్చారు. నెట్ జీరో--ఆరోగ్యకరమైన క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ముప్పాళ్ల గ్రామంలోని గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 'అనంత ఆరణ్య ప్లాంటేషన్' కార్యక్రమానికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పచ్చదనం పెంపుతో విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. నాటిన మొక్కలను సంరక్షించి అవి వృక్షాలుగా ఎదిగేలా చూడాలని సూచించారు. అనంతరం స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చందర్లపాడు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని 'పరిశుభ్రమైన గ్రామం--పచ్చని గ్రామం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. గ్రామంలో పరిశుభ్రత పాటించడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలు నాటి సంరక్షించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని నిరంతరం సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమాల్లో నందిగామ ఆర్డీవో గడ్డిపాటి అనిల్ కుమార్, డీపీవో సీతా మహాలక్ష్మి, తహసీల్దార్ వాసిరెడ్డి రామకోటేశ్వరరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

భారత క్రికెట్ భవిష్యత్ ప్రణాళికలకు దిశానిర్దేశం

95వ బీసీసీఐ వార్షిక సాధారణ సమావేశంలో పాల్గొన్న ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని)

ముంబై/విజయవాడ, మహానగర్



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) 95వ వార్షిక సాధారణ సమావేశం ముంబైలోని బీసీసీఐ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైక్యా, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు, వివిధ రాష్ట్ర క్రికెట్ సంఘాల ప్రతినిధులతో పాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని) సమావేశంలో పాల్గొన్నారు. భారత క్రికెట్‌ను మరింత పటిష్టం చేయడం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం, రాష్ట్ర క్రికెట్ సంఘాలతో సమన్వయం పెంపొందించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. బీసీసీఐ ఆర్థిక వ్యవహారాలు, క్రికెట్ మౌలిక వసతుల అభివృద్ధి, స్టేడియాల ఆధునీకరణ, ఆటగాళ్లకు మెరుగైన సౌకర్యాల కల్పన, యువ ప్రతిభను ప్రోత్సహించడం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. క్రికెట్ అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల వినియోగం, రాష్ట్ర క్రికెట్ సంఘాలకు అందిస్తున్న సహకారం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించడం వంటి అంశాలపై సభ్యులు చర్చించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న యువ ప్రతిభను గుర్తించి, వారికి నాణ్యమైన శిక్షణ, ఆధునిక సౌకర్యాలు, తగిన వేదికలు కల్పించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. అలాగే దేశవ్యాప్తంగా క్రికెట్ స్టేడియాల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేసి, ప్రేక్షకులు, ఆటగాళ్లు, అధికారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరించాల్సిన అంశాలపై చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోనూ క్రికెట్ మౌలిక వసతుల అభివృద్ధికి ఏసీఏ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. రాష్ట్రంలోని ప్రతిభావంతులైన యువ క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించడంతో పాటు మహిళా క్రికెట్ సహా అన్ని విభాగాల్లో క్రికెట్ అభివృద్ధికి అవసరమైన చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. బీసీసీఐ, రాష్ట్ర క్రికెట్ సంఘాల మధ్య సమన్వయంతో దేశంలో క్రికెట్ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని సమావేశంలో చర్చించగా, మౌలిక వసతులు, యువ ప్రతిభ, పరిపాలన, ఆర్థిక వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యులు అభిప్రాయపడ్డారు.

మహానగర్

పొంచి ఉన్న హిమ ముంపు

హిమాలయాలు ఒక విశాలమైన సహజ జల వ్యవస్థ. దీని కారణంగా ప్రవహిస్తున్న నదులు దక్షిణాసియాలోని వందల మిలియన్ల కొద్ది ప్రజలకు జీవనాధారంగా ఉన్నాయి. హిమానీనదాలు వేగంగా కరుగుతుండటం, అలా కరిగిన నీటితో ఏర్పడిన సరస్సులు, అస్థిరంగా మారుతుండటం, మరోవైపు పర్వత ప్రాంతాలపై పర్యవేక్షణాలోపం కారణంగా హిమాలయాలు ప్రమాదకర దశకు చేరుకుంటున్నాయని తాజా పరిశోధన తెలిపింది.నేపాల్, టిబెట్‌లో 1,300 మందికి పైగా ప్రాణాలు కోల్పోయి, భారీ విధ్వంసం సంభవించిన వరదల తర్వాత ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయి. హిమాలయ పర్యావరణ వ్యవస్థలో వేగంగా వస్తున్న మార్పుల కారణంగా ఏ స్థాయిలో ముప్పు పెరుగుతోందో ఈ పరిశోధనా ఫలితాలు తెలిపాయి.గ్లోబల్ కన్సల్టెన్సీ సిస్టమిక్ రిపోర్ట్ ప్రకారం, హిమాలయాల్లోని హిమానీనదాలు దశాబ్దం కిందటితో పోలిస్తే ఇప్పుడు 65 శాతం వేగంగా ద్రవ్యరాశిని కోల్పోతున్నాయి. ఈ నివేదికను ఇంటిగ్రేటెడ్ మౌంటైన్ ఇనిషియేటివ్ రూపొందించింది. దీనికి ఐసీఐఎంవోడీ, జీబీ పంత్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ ఎన్విరాన్‌మెంట్ సాంకేతిక సహకారం అందించాయి.

హిమాలయ-కారాకోరం ప్రాంతంలో 40వేల హిమానీనదాలు ఉన్నట్లు అంచనా వేయగా, వాటిలో కేవలం 21 హిమానీ నదాలను మాత్రమే నిరంతరం,సమగ్రంగా పర్యవేక్షిస్తున్నారని రిపోర్టు చెబుతోంది. ఈ పర్యవేక్షణ లోటు ఆందోళన కలిగించే విషయమే. ఎందుకంటే హిమాలయాల భౌగోళిక స్వరూపం వేగంగా మారిపోతోంది.హిమానీనదాలు కరిగి వెనక్కి తగ్గుతున్న కొద్దీ, వాటి వెనుక పెద్ద పెద్ద సరస్సులు ఏర్పడుతున్నాయి. వీటిని రాళ్లు, మంచుతో కూడిన అస్థిరమైన సహజ అడ్డంకులు నిలువరించి ఉంచుతున్నాయి. సమయంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో పెర్మాఫ్రాస్ట్ , అంటే శాశ్వతంగా గడ్డకట్టిన నేల క్రమంగా కరిగి అస్థిరంగా మారుతోంది. ఎత్తైన పర్వత వాలు కూడా బలహీనపడుతోంది. దీని వల్ల ఒక ప్రమాదం మరో ప్రమాదానికి దారితీసే అవకాశం పెరుగుతోందని ఈ రిపోర్టు చెబుతోంది. ఈ ముప్పు స్థాయి ఎంత ఉంటుందో భారత్ వద్ద ఇప్పటికే ఆధారాలు ఉన్నాయి.భారత్ భూభాగంలో సుమారు 18 శాతం హిమాలయ ప్రాంతమే ఉన్నప్పటికీ, దేశంలో సంభవించే విపత్తుల్లో దాదాపు 35 శాతం ఈ ప్రాంతంలోనే జరుగుతున్నాయని నివేదిక చెబుతోంది.2025లో భారత హిమాలయ ప్రాంతంలోని అధికప్రమాదం ఉన్న 189 హిమానీనద సరస్సులపై నిర్వహించిన శాస్త్రీయ అంచనా తర్వాత వాటిల్లో 56 సరస్సులను 'అత్యంత ప్రమాదకరమైనవిగా' వర్గీకరించినట్టు జూలైలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు తెలిపింది. భారత హిమాలయ నదీ పరివాహక ప్రాంతాల్లో 10 హెక్టార్లకు పైగా విస్తీర్ణం ఉన్న 2,485 హిమానీనద సరస్సులను కేంద్ర జల సంఘం పర్యవేక్షిస్తోందని ప్రభుత్వం వెల్లడించింది.సహజ ఆనకట్టలను బద్దలుకొట్టుకుని కొట్టి హిమానీనదాలుఒక్కసారిగా పొంగిపొర్లితే ఎంతటి విధ్వంసం జరుగుతుందో హిమాలయాలు ఇప్పటికే చవిచూశాయి.2023లో హిమానీనద సరస్సు ఉప్పొంగి వచ్చిన వరదల కారణంగా సిక్కింలో కనీసం 70 మంది చనిపోయారు. రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. 2021లో ఇలాంటి విపత్తు కారణంగా రిషిగంగా, ధౌలిగంగా లోయల్లో భారీ వరదలు సంభవించి 200 మందికిపైగా మరణించారు.అయితే హిమాలయాల నుంచి పొంచి ఉన్న ప్రమాదం ఇలాంటి భారీ వరదలకే పరిమితం కాలేదు.ఈ శతాబ్దం మధ్య నాటికి చాలా హిందూ కుష్ హిమాలయ నదీ పరీవాహక ప్రాంతాల్లో 'పీక్ వాటర్' ఏర్పడుతుందని ఐసీఐఎంఓడీ పేర్కొంది. అంటే, హిమానీనదాలు కరిగే కొద్దీ నదుల్లోకి చేరే నీటి పరిమాణం ఒక దశలో గరిష్ఠ స్థాయికి చేరుతుంది. ఆ తర్వాత హిమానీనదాలు మంచు ద్రవ్యరాశిని కోల్పోతూ పోవడంతో ఆ నీటి ప్రవాహం క్రమంగా తగ్గడం మొదలవుతుంది.హిమాలయాలపై ఆధారపడటం వల్ల ఆర్థికంగా ఎంత ప్రమాదకరమో ఈ కొత్త పరిశోధన స్పష్టం చేస్తోంది.హిమాలయాల నుంచి లభించే నీరు భారత జీడీపీలో దాదాపు 20 శాతానికి ఆధారంగా ఉందని నివేదిక అంచనా వేసింది. గోధుమ, వరి, టీ సాగుతో పాటు జలవిద్యుత్, తీర్థయాత్రల ఆధారిత ఆర్థిక కార్యకలాపాలకు ఈ నీరే కీలకంగా ఉందని తెలిపింది."హిమాలయాలు మన భూమికి మూడో ధ్రువం లాంటివి, ఆర్కిటిక్ లేదా అంటార్కిటికా ధ్రువంలా కాకుండా ఇక్కడ కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు" అని ఆర్థికవేత్త లార్డ్ నికోలస్ స్టెర్న్ అన్నారు.ఇది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీలకమైన మౌలిక వసతులతో ముడిపడి ఉంది," అని ఆయన అన్నారు. అయితే వాటికి ఆధారంగా ఉన్న పర్యావరణ వ్యవస్థ "పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయే కీలక దశకు చేరువవుతోంది" అని ఆయన హెచ్చరించారు.హిమాలయల్లో హిమానీ నదాల కరుగుదలకు బ్లాక్ కార్బన్ దాదాపు మూడోవంతు కారణమని సిస్టమ్‌ఐక్యూ పరిశోధన అంచనా వేసింది. ఇందులో అధిక భాగం మైదాన ప్రాంతాల్లోని ఇటుక బట్టీల నుంచి వెలువడుతోంది. మంచు, హిమానీనదాలపై పేరుకునే ఈ మసి ఎక్కువ సూర్యకాంతిని గ్రహించడం వల్ల అవి మరింత వేగంగా కరుగుతాయి.ప్రపంచవ్యాప్తంగా వెలువడే గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలతో పోలిస్తే, బ్లాక్ కార్బన్ కాలుష్యాన్ని తగ్గించడం భారత్, పొరుగు దేశాలు నేరుగా చర్యలు తీసుకోగల అంశం అని నివేదిక పేర్కొంది."హిమాలయాలు ఒక కీలక మలుపు దశకు చేరుకుంటున్నాయి. లక్షలాది మంది ప్రజల ప్రాణాలు, జీవనోపాధి ఇప్పుడు ప్రమాదంలో ఉన్నాయి," అని సిస్టమ్‌ఐక్యూ సీనియర్ డైరెక్టర్, నివేదిక ప్రధాన రచయిత అరుషి చోప్రా అన్నారు. "హిమానీనదాలు పదేళ్ల క్రితం కంటే ఇప్పుడు మరింత వేగంగా కరుగుతున్నాయి" అన్నారు. బ్లాక్ కార్బన్ కాలుష్యాన్ని తగ్గించడం, హిమానీనదాల పర్యవేక్షణను పెంచడం, ముందస్తు ప్రమాద హెచ్చరిక వ్యవస్థలను మెరుగుపరచడం, కొండ ప్రాంతాల్లో పర్యాటక రంగాన్ని మార్చడం వంటివి ఉన్నాయి.విపత్తును ఎదుర్కొనే సన్నద్ధతను పెంచడం నివేదిక సూచించిన ప్రధానమైన లక్ష్యాల్లో ఒకటి. ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడం నుంచి కీలకమైన నిర్మాణాలు దెబ్బతినకుండా కాపాడటం వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వాలు ముందే నిర్ణయించుకోవాలని పేర్కొంది.మరో ముఖ్యమైన సూచన పర్యటకంపై పునరాలోచన. భారత హిమాలయ ప్రాంతంలో ఏడాదికి దాదాపు 40 కోట్ల పర్యటక సందర్శనలు నమోదవుతున్నాయి. పర్యటకుల సంఖ్యను వీలైనంతగా పెంచడమే లక్ష్యంగా కాకుండా, పర్యటకం ద్వారా వచ్చే విలువ స్థానికంగానే మిగిలి, తిరిగి ఆ ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడేలా విధానాన్ని మార్చాలని పరిశోధకులు సూచిస్తున్నారు.హిమాలయాల్లో ఎదురయ్యే ప్రమాదాలు రానురాను మరింత సంక్లిష్టంగా మారుతున్నాయని ఐసీఐఎంఓడి డైరెక్టర్ జనరల్ పెమా గ్యామ్‌ట్షో తెలిపారు."హిమానీనదాలు కరిగిపోతున్నాయి. శాశ్వతంగా గడ్డకట్టిన నేల, ఎత్తైన కొండ వాలు ప్రాంతాలు మరింత అస్థిరంగా మారుతున్నాయి. దీని వల్ల దిగువ ప్రాంతాల్లోని ప్రజలు, అక్కడి మౌలిక సదుపాయాలు కూడా ఒకదానితో ఒకటి ముడిపడిన వరుసగా సంభవించే ప్రమాదాల బారిన పడే ముప్పును ఎదుర్కొంటున్నారు" అని చెప్పారు.ఈ ప్రమాదాలకు హిమాలయాలపై గీసిన దేశ సరిహద్దులు అడ్డుకావు. ఇలాంటి విపత్తులు "జాతీయ సరిహద్దులను పట్టించుకోవు. ఏ ఒక్క దేశం వాటిని ఒంటరిగా ఎదుర్కోలేదు" అని గ్యామ్‌షో అన్నారు.అందుకే సరిహద్దులు దాటి పర్యవేక్షణ, ప్రమాదాల సమాచారాన్ని పరస్పరం పంచుకోవడం, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం, విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచేందుకు సంయుక్తంగా పెట్టుబడులు పెట్టడం అత్యవసరంగా మారాయి. ఈ పర్వతాలపై ఆధారపడి జీవిస్తున్న కోట్లాది మంది ప్రజల ప్రాణాలను, జీవనోపాధులను, ఆర్థిక వ్యవస్థలను రక్షించడానికి కూడా ఇది చాలా ముఖ్యం.

యూపీఐ చార్జీల మోత



సాంకేతికత అభివృద్ధి చెందుతున్నకొద్దీ సౌకర్యాలు మెరుగుపడతాయనేది తెలిసిందే. అయితే ఆ సాంకేతికత వ్యాపార సూత్రంగా మారినప్పటి నుంచీ సమస్యలు మొదలవుతాయి. ఎందుకంటే వడ్డింపులు లేకుండా వ్యాపారం ఉండదు. వడ్డింపులు మొదట్లో నొప్పి తెలియకుండా ఉండీఉండనట్టుగానే ఉంటాయి. క్రమంగా డోసు పెరుగుతుంది. ప్రజలు క్రమంగా అలవాటు పడుతారులే అని వ్యాపార వర్గాలు భావిస్తుంటాయి.ఇంజనీరింగ్ కోర్సులు ఎంచుకోండి ఈ సూత్రం తాజాగా యూపీఐ అనే ఆన్‌లైన్ చెల్లింపుల వ్యవస్థకూ వర్తిస్తున్నదా? అనే సందేహాలు సామాన్యుల్లో మొదలయ్యాయి. 2016లో మొదలైన యూపీఐ విధానంలో సెల్‌ఫోన్లు లేదా ఇతర ఆన్‌లైన్ పద్ధతుల్లో క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా చెల్లింపులు చిటికెలో జరిపే సౌలభ్యం ఏర్పడింది. పాలు, కూరగాయలు మొదలుకొని పచారీ సామాను దాకా యూపీఐపై చెల్లింపులు జోరుగా సాగుతుండటం మనం చూస్తున్నాం. టీ తాగినా, బిస్కెట్ పొట్లం కొన్నా సెల్‌ఫోన్ తీయడం.. స్కాన్ చేసి చెల్లింపు జరుపడం సర్వసాధారణం అయిపోయింది. ఎలాంటి చార్జీలు ఉండవనే నమ్మకం కారణంగా ఈ చెల్లింపుల వ్యవస్థ అంచెలంచెలుగా ఎదిగింది. కేవలం గత నెలలోనే 2,451 కోట్ల లావాదేవీల కింద రూ.29.82 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. నిరుడు అంటే 2025-26 లెక్కలు తీసుకుంటే రూ.24,162 కోట్ల లావాదేవీలకుగాను రూ.314 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. ఫోన్‌పే (45.9 శాతం), గూగుల్ పే (32.4 శాతం), పేటీఎం (8.1 శాతం) వాటాతో మొదటి మూడు స్థానాలను ఆక్రమించాయి.పారిశ్రామిక పరికరాలు కనుగొనండి పదేండ్ల క్రితం చిన్న మొక్కగా మొదలైన యూపీఐ చెల్లింపుల వ్యవస్థ ఇప్పుడు వటవృక్షం స్థాయికి ఎదిగింది. అయితే కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన కొన్నిరకాల రుసుములతో యూపీఐ వేగానికి బ్రేకులు పడుతాయా? అనే అనుమానాలు మొదలయ్యాయి. అయితే ఎంతో కొంత చార్జీ చేయకుండా ఉచిత సేవ ఎన్నాళ్లు కొనసాగిస్తారనే వాదనలూ వినిపిస్తున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ) యూపీఐ చెల్లింపుల విధానంలో కీలక మార్పులు చేసింది. తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్ వినియోగదారుల్లో కలకలం సృష్టించింది. ఇకపై వ్యక్తుల నుంచి వ్యాపారికి (పీ2ఎం) రూ.2,000కు పైబడి జరిపే యూపీఐ చెల్లింపులపై 0.4% మేర మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధిస్తారు. ఈ సుంకం చెల్లింపు మొత్తం పెరుగుతున్నకొద్దీ మారుతుంది. ఈ అదనపు చార్జీ వినియోగదారులు కాకుండా వ్యాపారులే బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలకు చెల్లించాల్సి ఉంటుంది. అయితే రూ.2,000 లోపు లావాదేవీలకు ఎలాంటి చార్జీలూ ఉండవు. యూపీఐ వ్యవస్థను దీర్ఘకాలికంగా నిలబెట్టేందుకు, బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలకు ఆదాయం కల్పించేందుకు తీసుకున్నట్టుగా చెప్తున్న ఈ నిర్ణయం యూపీఐ చెల్లింపులపై తీవ్ర ప్రభావం చూపుతుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రుసుమును వ్యాపారులే భరించాలని, వినియోగదారులపై దీనిని రుద్దకుండా చూస్తామని అంటున్నప్పటికీ ఈ వివరణ అంతగా నమ్మకం కలిగించలేకపోతున్నది. ఇందుకు రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి; వ్యాపారులు ఈ అదనపు భారాన్ని వినియోగదారుల మీదకు నెడుతారనే అనుమానాలు వ్యక్తం కావడం. రెండు; మొత్తంగా ఈ చెల్లింపులను నిరాకరించే అవకాశాలు ఉండటం. అయితే కొన్ని మినహాయింపులూ ఇవ్వడం గమనార్హం. రూ.2,000 వరకు చెల్లింపులపై ఎలాంటి రుసుమూ ఉండదు. ఆ పైచిలుకు చెల్లింపులను వ్యాపారులు నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేస్తే వినియోగదారుకు వేరే మార్గం ఉండదనేది తెలిసిందే. గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాల్లో జరిపే చెల్లింపులపై ఈ ఎండీఆర్ రుసుము ఏమాత్రం వర్తించదు. వ్యక్తిగత స్థాయిలో జరిపే లావాదేవీలు పూర్తిగా ఉచితమే. యూపీఐ వ్యవస్థ నిర్వహణ, విస్తరణ వ్యయాన్ని ఇంతవరకు ప్రభుత్వం, బ్యాంకు లు, చెల్లింపు సంస్థలు భరిస్తున్నాయి. ఎండీఆర్ ద్వారా ఆ భారాన్ని వ్యాపారుల మీదకు మళ్లిస్తున్నట్టు తాజా నోటిఫికేషన్ వెల్లడిస్తున్నది. కానీ ఇది అంతిమంగా వినియోగదారుల జేబులకు చిల్లు పెట్టే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద యూపీఐ వ్యవస్థను ఏర్పాటు చేసిన భారత్‌లో అందుకు అవసరమైన సాంకేతిక వ్యయం సమస్యగా మారినట్టు కనిపిస్తున్నది. ఫలితంగా వినియోగదారులు నగదు చెల్లింపులే నయమనుకునే రోజులు వస్తే అందులో ఆశ్చర్యం ఏముంటుంది?

ఎవరికి ఎవరు?



తాము సొంతంగా తయారుచేసుకున్న ఒక నాటు క్షిపణితో సౌదీ అరేబియాకు చెందిన ఎఫ్--15 యుద్ధవిమానాన్ని కూల్చివేశామంటూ హౌతీలు చేసిన ప్రకటన ప్రపంచాన్ని నివ్వెరపరచింది. ఒక 'లోకల్ మేడ్' సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్‌తో ఈ అత్యంత శక్తిమంతమైన, అత్యాధునిక అమెరికన్ యుద్ధవిమానాన్ని సెంట్రల్ యెమెన్‌లోని మారిబ్ ప్రావిన్సులో తాము నేలకూల్చామన్న వార్తను మిగతా ప్రపంచం అంత సులభంగా నమ్మదని ఈ తిరుగుబాటుదా రులకు తెలుసు. కనుకనే, అది గాలిలో ఎగురుతున్నప్ప టినుంచి నేలకూలేం తవరకూ మొత్తం ఓ నాలుగునిముషాల వీడియోను వారు విడుదల చేశారు. అత్యాధునిక రాడార్లు, మిసైల్ హెచ్చరిక వ్యవస్థలు దట్టించివున్న ఈ అమెరికా తయారీ యుద్ధవిమానం హౌతీల చేతిలో కూలినట్టుగా చెబుతున్న ఆ వీడియో నిజమైనదో, నకిలీదో తేల్చడానికి రంగంలోకి దిగిన పాశ్చాత్య మీడియా సంస్థలు, సాంకేతిక సంస్థలు పలురకాలుగా దానిని పరీక్షించే పనిలో పడ్డాయి. మొదట కొద్దిసేపు థెర్మల్ గ్రాఫిక్స్ ఉన్న ఈ వీడియో చివరలో తగలబడిపోతున్న యుద్ధవిమానం, దాని చుట్టూ చేరి నినాదాలు చేస్తున్న హౌతీలు కనిపిస్తున్నారు. విమానం తోకభాగాన ఉన్న నాలుగు అంకెల సీరియల్ నెంబర్, సౌదీ జెండా తదితర గుర్తులన్నీ ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. సౌదీ వైమానిక స్థావరాల్లో ఉన్న విమానాల వివరాలతో దీనిని సరిపోల్చి, కూల్చివేత నిజం అని తేల్చుకున్న మీడియా సంస్థలు హౌతీలకు ఇంత సాంకేతికశక్తి ఎలా వచ్చింది? అంటూ విశ్లేషణలు ఆరంభించాయి. ఇరాన్ మీద అమెరికా యుద్ధం మొదలెట్టిన తరువాత కుప్పకూలిన రెండవ ఎఫ్--15 ఇది. ఏప్రిల్‌లో ఇరాన్ జరిపిన దాడిలో ఒక విమానం కూలి, మరొకటి కనిపించకుండా పోయింది. మొదటి ఎఫ్15ను ఇరాన్ కూల్చివేసినప్పుడు ఆశ్చర్యపోయిన పాశ్చాత్యమీడియా ఇప్పుడు రెండోది హౌతీల చేతిలో ధ్వంసమైంది కనుక, ఇరాన్ సాంకేతికసాయం ఈ తిరుగుబాటుదారులకు ఎంత ఉధృతంగా చేరుతోందో లెక్కలు వేస్తోంది. నలిగిన దుస్తులు, అరిగిన చెప్పులు, చేతిలో నాటుతుపాకీతో హౌతీలు ఈ వీడియోను విడుదల చేసి, తమను తక్కువగా అంచనావేయవద్దని అమెరికా, దాని మిత్రదేశమైన సౌదీ అరేబియాకు బలమైన సంకేతాన్ని పంపించారు. తాము మహాశక్తిమంతులమనీ, ఎంతటి యుద్ధానికైనా సంసిద్ధంగా ఉన్నామని దాని అర్థం. ప్రస్తుతానికి ప్రచారయుద్ధంలో వారిదే పైచేయి. ఇప్పటికే సౌదీపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తున్న హౌతీలు ఇప్పుడు యుద్ధవిమానం కూల్చివేత ప్రకటనతో పశ్చిమాసియా ఉద్రిక్తతలను మరింత పెంచేశారు. సౌదీ--హౌతీ ఘర్షణ మక్కా మదీనా వరకూ చేరడం కూడా ఆందోళన కలిగించే పరిణామం. మక్కాకు దక్షిణంగా ఒక హౌతీ డ్రోన్‌ను కూల్చివేశామని సౌదీ ప్రకటించడం, తాము మక్కాజోలికి పోనేలేదని హౌతీలు చెబుతున్నా, ఇస్లామిక్ దేశాల సమాఖ్య సహా చాలా దేశాలు ఈ పరిణామాన్ని ఖండించడం తెలిసిందే. 'రెడ్‌లైన్' దాటవద్దని హౌతీలను హెచ్చరిస్తున్న సౌదీకి అండగా నిలవాల్సిన పాకిస్థాన్, తుర్కియేలు కూడా మొఖం చాటేశాయి. పవిత్ర మక్కానగరం మీదే దాడిప్రయత్నం జరిగిందని సౌదీ అంటున్నప్పుడు మక్కా ఒప్పందానికి లోబడి మూడుదేశాలూ ఏకతాటిపైకి రాలేకపోవడం విశేషం.

యెమెన్‌లోని చాలా ప్రాంతాలను తమ అధీనంలోకి తెచ్చుకొని, ఎర్రసముద్రం తీరాన్ని గుప్పిట్లో పెట్టుకొని, మూడు కీలకమైన ద్వీపాలను వేగంగా స్వాధీనం చేసుకున్న హౌతీలమీద యుద్ధవిమానాలతో విరుచుకుపడమని అమెరికాను సౌదీ కోరితే, నేరుగా వారితో తలపడేది లేదని ట్రంప్ కూడా తేల్చేశారు. హౌతీలను వెనక్కునెట్టడానికి సౌదీ దాడులు ఒక్కటే సరిపోవని ట్రంప్‌కు తెలియకపోదు. దాడులతో సౌదీ చమురు ఉత్పత్తిని దెబ్బతీసి, బాబ్--అల్ మాండెబ్ జలసంధి స్వాధీనం సహా యూరప్--ఆసియా మధ్య కీలక చమురు రవాణామార్గాన్ని నియంత్రిస్తున్న హౌతీలతో కయ్యం కంటే వియ్యం ఉత్తమమని ట్రంప్ భావిస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. సౌదీ కోసం హౌతీలతో పోరాడేకంటే, వారినే తనదారికి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నట్టు ఉంది. ఒమాన్‌లో అమెరికా--హౌతీ మధ్య చర్చల్లో ఉభయపక్షాలు బాగానే ఇచ్చిపుచ్చుకుంటున్నాయట. ఇవి అంతిమంగా ప్రపంచానికి ప్రయోజనం చేకూర్చుతాయో లేదో తెలియదు కానీ, సౌదీ యువరాజు ఎంబీఎస్‌కు మాత్రం ఈ వరుస పరిణామాలన్నీ పెద్ద ఎదురుదెబ్బ.

ఓటు చోరీ, అధికారం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ

బంగాల్ ఉపఎన్నికల్లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్? కాంగ్రెస్ (టీఎంసీ)ని పార్టీ పేరు, గుర్తులను ఉపయోగించవచ్చని ఎన్నికల సంఘం (ఈసీ) ఆదేశించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ప్రజాతీర్పును కాపాడడమే ఎన్నికల సంఘం ప్రధాన విధి అని, కానీ దానికి బదులుగా అది ప్రజల తీర్పును తారుమారు చేసే శక్తులకు సహకరిస్తోందని శుక్రవారం తీవ్ర విమర్శలు చేశారు. "మొదట శివసేన, ఆ తర్వాత ఎన్సీపీ, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్. ప్రతిసారీ ఇదే పద్ధతి. పార్టీలను చీల్చడానికి బీజేపీ, ఎన్నికల సంఘం చేతులు కలుపుతాయి. ఆ తర్వాత వాటి ఎన్నికల గుర్తును లాగేసుకుంటాయి. ఒక పార్టీ మొత్తాన్నే దొంగిలించగలిగినప్పుడు, కోట్లాది మంది భారతీయుల ఓట్లను కూడా చోరీ చేయడంలో ఆశ్చర్యం లేదు. ఓటు చోరీ, గవర్నమెంట్ చోరీ, ఇప్పుడు పార్టీ చోరీ– ఇవి మన ప్రజాస్వామ్య పతనానికి చిహ్నాలుగా మారాయి. అందుకే ఈ పోరాటం కేవలం మమతా బెనర్జీది మాత్రమే కాదు. ఇది స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు కోరుకునే ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ఓటరు పోరాటం" అని రాహుల్ గాంధీ ఎక్స్? వేదికగా పేర్కొన్నారు.



మోదీకి పుట్టిన రోజు కానుక

బంగాల్ ఉప ఎన్నికల వేళ ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్? (ఏఐటీసీ) వర్గాలు తమ పార్టీ గుర్తు వాడకూడదని ఎన్నికల సంఘం ఆదేశించింది. అలాగే శుక్రవారం ఉదయంలోగా తమకు నచ్చిన పేర్లు, గుర్తులను సమర్పించాలని కోరింది. దీనిని కాంగ్రెస్ పార్టీ గురువారం తీవ్రంగా ఖండించింది. ఇది రాజ్యాంగ బాధ్యతల నుంచి ఎన్నికల సంఘం తప్పుకోవడమేనని విమర్శించింది. ఏఐటీసీ పేరు, గుర్తును నిలిపివేయడం అనేది ప్రధాని నరేంద్ర మోదీకి సీఈసీ జ్ఞానేశ్ కుమార్? 'అర్ధరాత్రి ఇచ్చిన పుట్టినరోజు కానుక' అని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది.

ఎవరికీ నష్టం వాటిల్లకుండా ఉండేందుకే!

గురువారం రాత్రి ఈసీ ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వీటిపై మమతా బెనర్జీ, అరూప్రాయ్? నేతృత్వంలోని రెండు వర్గాల నాయకుల వాదనలు విన్న తర్వాత 'ఎలక్షన్ సింబల్స్? (రిజర్వేషన్? అండ్ అలాట్?మెంట్) ఆర్డర్? 1968' నిబంధనల ప్రకారం, ఈ అంశంపై తగు నిర్ణయం తీసుకుంటామని ఈసీ పేర్కొంది. ప్రస్తుతం ఇరువర్గాలు తమదే అసలైన పార్టీ అని చెప్పుకుంటున్నాయి కాబట్టి, దీనిపై తామ్ము ఓ సమగ్ర నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది. అందుకే రెండు వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడానికి, వారి హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించడానికి, గత సంప్రదాయాలను అనుసరించి ఈ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినట్లు ఈసీ పేర్కొంది. "అరూప్? రాయ్? (పిటిషనర్?) నేతృత్వంలోని వర్గంగానీ, మమతా బెనర్జీ (ప్రతివాది) నేతృత్వంలోని వర్గం కానీ, ఆల్? ఇండియా తృణమూల్ కాంగ్రెస్ అనే పార్టీ పేరును ఉపయోగించడానికి అనుమతి లేదు. అలాగే ఇంతకు ముందు ఆ పార్టీకి కేటాయించిన పూలు, గడ్డి గర్తును ఉపయోగించడానికి కూడా ఈ రెండు వర్గాలకు అనుమతి ఉండదు" అని కమిషన్ స్పష్టం చేసింది.

తీవ్రంగా ఖండించిన మమత వర్గం

ఈసీ జారీ చేసిన ఈ ఉత్తర్వులను మమతా బెనర్జీ వర్గం తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని పేర్కొంది. మరోవైపు రితబ్రత, అరూప్ రాయ్?ల వర్గం ఈసీ నిర్ణయాన్ని స్వాగతించింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ– మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీపై విమర్శలు గుప్పించింది. "టీఎంసీకి ప్రజల శాపం తగిలింది. గత 15ఏళ్లుగా బంగాల్? ప్రజలపై వారు సాగించిన హింసకు, వేధింపులకు ఇదే సరైన సమాధానం. వారికి ఇలా జరగాల్సిందే" అని ఆ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి దేబ్‌జిత్ సర్కార్ అన్నారు. బంగాల్ రాష్ట్రంలోని నందిగ్రామ్, రెజీనగర్ అసెంబ్లీ నియోజక వర్గాలకు అక్టోబర్ 6న ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈసీ తీసుకున్న తాజా నిర్ణయం మమత వర్గానికి పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.

జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర ముఠా గుట్టురట్టు

జమ్మూకశ్మీర్ పోలీసులు ఓ ఉగ్రవాద ముఠా గట్టురట్టు చేశారు. లష్కరే తోయిబా ఉగ్రవాదులకు ఆశ్రయం, సహాయం అందించిన ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఒక పిస్టల్, మ్యాగజైన్, మందుగుండు సామగ్రితో పాటు రెండు చైనీస్ గ్రెనేడ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఉగ్రవాదులకు సహకరిస్తున్న ఈ నెట్‌వర్క్‌పై దర్యాప్తు ముమ్మరం చేశారు.

తమ దర్యాప్తులో, జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ, కోట్ చార్వార్ ప్రాంతాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు లష్కరే తోయిబా ఉగ్రవాదులకు సహకరించినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. వీరు ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడమే కాకుండా, రాజౌరీ-రేసి, పిర్ పంజాల ప్రాంతాల గుండా షోపియాన్ వరకు వారు వెళ్లడానికి సహాయపడ్డారని చెప్పారు. అంతేకాదు నిషేధిత ఎల్ఈటీ ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న లాజిస్టిక్స్ మాడ్యూల్‌లో ఈ ముగ్గురు అనుమానితులు భాగంగా ఉన్నారని పేర్కొన్నారు. వీరిపై రాజౌరీలోని ధర్మసాల్ పోలీసు స్టేషన్‌లో కేసు (ఎఫ్ఐఆర్ నెం.95/2026) నమోదు చేసినట్లు తెలిపారు. దీనిపై ప్రస్తుతం తాము సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. "ఉగ్రవాదుల మాడ్యూల్‌పై జరిపిన దర్యాప్తులో కీలక విషయాలు తెలిపాయి. కోట్ చార్వాల్‌కు చెందిన మహ్మద్ అజమ్, జాకీర్ హుస్సేన్, మహ్మద్ ముస్తాఖ్ అనే ముగ్గురు వ్యక్తులు నిషేధిత ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తోయిబాకు అనుబంధంగా ఉన్న లాజిస్టిక్ సపోర్ట్ మాడ్యూల్?లో భాగమని తేలింది. 2023లో రియాసిలోని చస్సానాలో జరిగిన ఎన్?కౌంటర్? జరిగింది. అందులో పలువురు ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే అంతకుముందు ఆ ఉగ్రవాదులకు ఈ ముగ్గురు నిందితులు సాయం చేయడం, ఆశ్రయం కల్పించడం, వారి కోరుకున్న చోటుకు వెళ్లేందుకు సహకరం అందించారు" అని పోలీసులు తమ అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.



ఇద్దరు ఉగ్రవాదులు హతం

కాగా, జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలపై భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉధంపూర్ జిల్లాలోని మజల్తా ప్రాంతంలోని బ్రెట్టల్ సోహన్, ఖుబ్బన్ అటవీ ప్రాంతాల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే వారికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహమ్మద్ (జేవీ)తో సంబంధాలున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సెప్టెంబర్ 16 (బుధవారం)న బ్రాటెల్ సోన్, ఖుబ్బన్ అటవీప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారని పక్కా సమాచారం అందడంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. సుమారు రాత్రి 9 గంటల సమయంలో సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. నిర్దిష్ట ప్రాంతాన్ని చుట్టుముట్టి గాలింపు ప్రారంభించారు. ఆపరేషన్ మొదలైన కాసేపటికే ఉగ్రవాదుల స్థావరం లక్ష్యంగా భద్రతాబలగాలు కాల్పులు జరిపాయి. పేలుళ్ల శబ్దాలు కూడా అటవీప్రాంతంలో వినిపించాయి. అయితే గురువారం ఉదయం భద్రతా వలయాన్ని తప్పించుకునేందుకు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరంగా కాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపాయి. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు చెప్పారు. అదనపు బలగాలతో అటవీ ప్రాంతాన్ని నలువైపులా దిగ్బంధించినట్లు తెలిపారు.

కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

అదనపు బలగాలను ఘటనాస్థలికి తరలించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఇద్దరు ఉగ్రవాదులు హతమైనప్పటికీ, ప్రాంతంలో మరెవరైనా దాక్కున్నారా అనే కోణంలో ఆపరేషన్ కొనసాగుతోంది. ఆపరేషన్ పూర్తిగా ముగియలేదని సైన్యం స్పష్టం చేసింది. మిగిలిన ముప్పును గుర్తించి నిర్వీర్యం చేసేందుకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో మోహరించి ఉన్నాయని వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. మరోవైపు జులై 8న ఓ ఎల్?ఈటీ ఉగ్రవాదిని ఎన్?కౌంటర్?లో మట్టుబెట్టాయి. షోపియాన్‌లోని సైద్‌పొరా ప్రాంతంలోని దట్టమైన పండ్ల తోటలో ఇద్దరు ఉగ్రవాదులు నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు నిఘా కెమెరాల్లో రికార్డైంది. లష్కరే కమాండర్ జాకీర్ గనాయ్, అతని అనుచరుడు లతీఫ్ భట్ సంచరిస్తున్నట్లు గుర్తించారు. దీంతో జులై 3న షోపియాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్?ఓజీ), ఆర్మీకి చెందిన రాష్ట్రీయ రైఫిల్స్(ఆర్ఆర్), సీఆర్?పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ సెర్చ్ ఆపరేషన్?ను ప్రారంభించి ఆ ఉగ్రవాదిని మట్టుబెట్టాయి.

పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాట్లాడుతుంది

అరేబియా సముద్రంలో భారత యుద్ధ నౌకను పాకిస్థాన్ నౌక ఢీకొన్న ఘటనకు సంబంధించి ఇస్లామాబాద్ చేసిన ఆరోపణలను భారత్ తిరస్కరించింది. ఈ ఘటనపై పాకిస్థాన్ ఇచ్చిన సమాధానం ఏ మాత్రం సమంజసం కాదని పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాట్లాడుతుందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, ఇరుపక్షాల మధ్య ఉన్న సంబంధిత ఒప్పందాల్లోని నిబంధనలను పాటించాలని సూచించారు.

"పాక్ నౌక చేసిన ప్రమాదకరమైన ఓవర్‌టేకింగ్ విన్యాసం, 1991 ఏప్రిల్ నాటి సైనిక విన్యాసాలకు సంబంధించి భారత్, పాక్? ఒప్పందంలోని ఆర్టికల్ 10ను ఉల్లంఘించింది. ఈ ఆర్టికల్ ప్రకారం సముద్రంలో నౌకాదళ విభాగాలు ఒకదానికొకటి మూడు నాటికల్ మైళ్ల పరిధిలో ఉండకూడదు. అంతేకాకుండా, సముద్రంలో నౌకలు ఢీకొనడాన్ని నివారించే అంతర్జాతీయ నిబంధనలను కూడా పాక్? ఉల్లంఘించింది." ఉత్తర అరేబియా సముద్రంలో గస్తీలో ఉన్న 'ఐఎన్ఎస్ కోల్‌కతా' వద్దకు పాకిస్థాన్ నౌక 'పీఎన్ఎస్ హునైన్' ప్రమాదకర రీతిలో దూసుకురావడం వల్లే ఈ ఘటన జరిగిందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ ఘటనపై ఇప్పటికే పాకిస్థాన్ చార్జ్ డి అఫైర్స్‌కు భారత్ తీవ్ర నిరసన తెలిపింది. కాగా, ఈ ఘటనలో భారత నౌకకు ఎలాంటి పెద్ద నష్టం వాటిల్లలేదని, అది ప్రస్తుతం సముద్రంలోనే తన విధులను నిర్వర్తిస్తోందని జైస్వాల్ వెల్లడించారు.

అసలేం జరిగింది?

మంగళవారం రాత్రి, ఉత్తర అరేబియా సముద్రంలో భారత నౌక గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. అయితే, ఈ ప్రమాదంలో భారత్‌వైపు ఎలాంటి నష్టం వాటిల్లలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. పాక్ నౌక హునైన్ క్లాస్‌కు చెందినదని, భారత్‌ది యుద్ధనౌక అని పేర్కొన్నాయి. ప్రమాద సమయంలో సముద్రం అల్లకల్లోలంగా ఉందని, ఘటన తర్వాత రెండు నౌకలు దూరంగా వెళ్లాయని వర్గాలు తెలిపాయి.



ఎర్ర సముద్రంపై భారత్ ఆందోళన

మరోవైపు ఎర్ర సముద్ర ప్రాంతంలో భద్రతా పరిస్థితి తీవ్రతరం కావడంపై భారత్ మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులు, ఆర్థిక ఆస్తులతో పాటు సౌదీ అరేబియా భూభాగాన్ని లక్ష్యంగా చేసుకుని హౌతీలు జరిపిన దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇలాంటి దాడులు ప్రాంతీయ భద్రతకు విఘాతం కలిగిస్తాయని రణ్‌ధీర్ జైస్వాల్ అన్నారు. హౌతీల దాడులు ప్రాంతీయ శాంతి, భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా బాబ్ అల్ మండబ్ జలసంధి గుండా నౌకాయాన స్వేచ్ఛకు ఇలాంటి పరిస్థితులు ముప్పుగా మారతాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరిస్తారని భారత్ ఆశిస్తున్నట్లు చెప్పారు.

బంగ్లాదేశ్ ఒప్పందాలపై

గత అవామీ లీగ్ ప్రభుత్వం హయాంలో కుదిరిన 101 ద్వైపాక్షిక ఒప్పందాలను ఢాకాలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) నేతృత్వంలోని ప్రభుత్వం సమీక్షిస్తోందన్న వార్తలపైనా విదేశాంగ శాఖ స్పందించింది. ఈ అంశానికి సంబంధించి కొన్ని మీడియా కథనాలను తాము చూశామని జైస్వాల్ తెలిపారు. అయితే బంగ్లాదేశ్ ప్రభుత్వం నుంచి భారత్‌కు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని చెప్పారు. భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ద్వైపాక్షిక ఒప్పందాలపై బంగ్లాదేశ్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను భారత్ పరిశీలిస్తుందని తెలిపారు. అధికారికంగా సమాచారం అందిన తర్వాతే దీనిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

మాల్దీవులకు ఆర్థిక సాయం

మాల్దీవులకు భారత్ అందిస్తున్న అభివృద్ధి, ఆర్థిక సహాయంపై కూడా విదేశాంగ శాఖ వివరాలు వెల్లడించింది. మాల్దీవులు తన 150 మిలియన్ డాలర్ల ట్రెజరీ బిల్ ఫెసిలిటీని పూర్తిగా చెల్లించినట్లు తెలిపింది. ఆ దేశంపై ఉన్న ఆర్థిక ఒత్తిడిని తగ్గించేందుకు భారత ప్రభుత్వం చర్యలు తీసుకుందని వెల్లడించింది. ఇందులో భాగంగా ఐదేళ్ల కాలంలో సుమారు 45 మిలియన్ డాలర్ల వడ్డీ చెల్లింపులను భారత ప్రభుత్వం భరించిందని విదేశాంగ శాఖ పేర్కొంది. మాల్దీవులతో అభివృద్ధి, ఆర్థిక సహకారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ప్రాంతీయ స్థిరత్వం, ఆర్థిక సహకారంలో భాగంగా పొరుగు దేశాలకు అవసరమైన సహకారం అందిస్తున్నట్లు వివరించింది.

నీట్ సంస్కరణలపై నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదిక

నీట్ పరీక్షలో నిర్మాణాత్మక సంస్కరణలపై సలహాలు ఇచ్చేందుకు నందన్ నిలేకని నేతృత్వంలో ఏర్పాటైన అత్యున్నత స్థాయి కమిటీ ఈ నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదికను సమర్పించే అవకాశం ఉంది. ఈ మేరకు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. జస్టిస్?లా నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనానికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ విషయాన్ని వెల్లడించారు. ఇస్రో మాజీ చైర్మన్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని గత కమిటీ సభ్యులతోనూ నిలేకని ప్యానెల్ విస్తృతంగా చర్చలు జరిపిందని తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఐఐటీ జాయింట్ సెక్రెటరీని ఆదేశించింది. ఈ మేరకు రెండు వారాల్లోగా పురోగతిని తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది.

నీట్ పరీక్ష నిర్వహణ కోసం శాశ్వత సిబ్బందితో కూడిన పటిష్టమైన, శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయడమే అత్యంత కీలకమని కోర్టు స్పష్టం చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చీఫా కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన కేంద్రాన్ని తాము స్వయంగా సందర్శించి వ్యవస్థను పరిశీలిస్తామని న్యాయమూర్తులు పేర్కొన్నారు. "వ్యవస్థ సరిగ్గా పనిచేస్తుందో లేదో, సిబ్బంది ఎలా ఉన్నారో చూడటానికి మేమే ఒక రోజు అక్కడికి వస్తాము. మొత్తం వ్యవస్థకు శాశ్వతత్వం ఉండటమే కీలకం అని మీరు తెలుసుకోవాలి. ఒక శాశ్వత స్థలం, శాశ్వత ఏర్పాట్లు ఉండాలి. కనీసం సగం మంది సిబ్బంది అయినా అక్కడ ఉండాలి. అందరూ డిప్యూటేషన్‌పై వచ్చినవారు కాకూడదు. శాశ్వత సిబ్బంది ఉండాలి. అప్పుడే ఒక శాశ్వత నిర్మాణం ఏర్పడుతుంది. జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) కొత్తగా ఆధునీకరించిన కేంద్రాన్ని సందర్శించి, అక్కడి వ్యవస్థను పరిశీలించాలని తాము భావిస్తున్నాం." అని ధర్మాసనం చెప్పింది. ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) తరపున న్యాయవాది తన్వి దుబే దాఖలు చేసిన పిటిషన్‌తో సహా పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే ఆగస్టు 19న విచారించిన సుప్రీం, ఎన్‌టీఏలో సంస్కరణలను సంస్థాగతం చేయాల్సిన అవసరం ఉందని గమనించింది. ఇందుకోసం రాధాకృష్ణన్ ప్యానెల్, నీలేకని కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి తీసుకున్న చర్యల గురించి తమకు తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. అంతకుముందు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ దుమారం రేపిన వేళ కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యల్లో భాగంగా పరీక్షా విధానంలో సంస్కరణలపై సిఫార్సులకు కమిటీని ఏర్పాటు చేసింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఇందులో నందన్ నీలేకనితో పాటు మరో ఐదుగురు ఈ టాస్క్ ఫోర్సులో సభ్యులుగా నియమించారు. ఇస్రో మాజీ చైర్మన్ యస్. సోమనాథ్, ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ డైరెక్టర్ తపన్ డేకా, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ వి. కామకోటి, కేంద్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్, పరిపాలనా నిపుణుడు అమృత్ లాల్ మీనా ఉన్నారు.

ప్రధాన బాధ్యతలు

చీఫా పరీక్ష వ్యవస్థను పునర్‌వ్యవస్థీకరించడం పరీక్షల్లో సాంకేతిక భద్రతను బలోపేతం చేయడం పేపర్ లీకులు, మాల్‌ప్రాక్టీస్‌ను అరికట్టేందుకు కొత్త వ్యవస్థలు రూపొందించడం పరీక్షల నిర్వహణలో నిర్మాణాత్మక సంస్కరణలు సూచించడం డిజిటల్ భద్రత, అభ్యర్థుల ధ్రువీకరణ, డేటా రక్షణకు అత్యాధునిక సాంకేతిక పరిష్కారాలు సిఫార్సు చేయడం భవిష్యత్తులో జాతీయ స్థాయి పరీక్షలు పారదర్శకంగా, విశ్వసనీయంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం

నందిగ్రామ్ ఉపఎన్నికల్లో దీదీకి షాక్

బంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం జరిగింది. ఉపఎన్నికలు జరగనున్న వేళ మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ తగిలింది. నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో నుంచి బంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వర్గం అభ్యర్థి సంచిత ప్రధాన్ దేవ్ అనూహ్యంగా తప్పుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి ఒక్క రోజు ముందు ఆమె తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. తమ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకున్న నేపథ్యంలో, నందిగ్రామ్ ఉపఎన్నికలో కాంగ్రెస్?కు తాము పూర్తి మద్దతు ఇస్తామని మమత ప్రకటించారు. తన వర్గం అభ్యర్థి పోటీ నుంచి తప్పుకున్న కొద్ది గంటలకే ఆమె ఈ ప్రకటన చేశారు. ఈ పరిస్థితుల్లో రాహుల్ గాంధీ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తనకు సంఘీభావం ప్రకటించారని వెల్లడించారు. తామంతా కలిసికట్టుగా బీజేపీపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అక్టోబర్ 6న జరగనున్న ఉప ఎన్నికల కోసం మమతా నేతృత్వంలోని వర్గానికి 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' అనే పేరును 'ఫుట్‌బాల్ ప్లేయర్' గుర్తును ఎన్నికల సంఘం శుక్రవారం కేటాయించింది. అదే సమయంలో ప్రత్యర్థి అరూప్ రాయ్ నేతృత్వంలోని వర్గానికి 'డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్' పేరు 'ఎన్వలప్' (కవరు) గుర్తును కేటాయించింది. టీఎంసీ పేరు, ఎన్నికల గుర్తు విషయంలో ప్రత్యర్థి వర్గాల మధ్య తీవ్ర వివాదం నడుస్తున్న తరుణంలో ఎన్నికల సంఘం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే, తృణమూల్ కాంగ్రెస్‌కు సాంప్రదాయంగా ఉన్న ఎన్నికల గుర్తును తొలగించడాన్ని మమతా బెనర్జీ వర్గం తీవ్రంగా ఖండించింది. ఈసీ నిర్ణయం వెలువడిన కొన్ని గంటల్లోనే సంచిత ప్రధాన్ దేవ్ తన నామినేషన్ ఉపసంహరించుకోవడం బంగాల్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

అసలేం జరిగింది?

నందిగ్రామ్ నుంచి మమతా వర్గం తరపున బరిలోకి దిగిన సంచిత ప్రధాన్ దేవ్ తన భర్త సత్యజిత్‌తో కలిసి బంగాల్ సచివాలయం 'నబన్న'కు వెళ్లారు. అక్కడ సీఎం సువేందు అధికారితో భేటీ అయ్యారు. సమావేశం ముగిసిన వెంటనే ఆమె తన నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు. దీంతో ఉపఎన్నికలో నందిగ్రామ్ నియోజకవర్గంలో 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' వర్గానికి అభ్యర్థి లేకుండా పోయారు.

'ప్రతిపక్షాలను విచ్ఛిన్న చేయడమే బీజేపీ లక్ష్యం'

మరోవైపు, ఈ పరిణామాలపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలను విచ్ఛిన్న చేయడం, బలహీనపరచడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని మమత ఆరోపించారు. అలాగే, 28 ఏళ్లుగా ఉన్న తమ పార్టీ అధికారిక గుర్తును ఈసీ ఏ విధంగా స్తంభింపజేస్తుందని ప్రశ్నించారు. ఆ పరిణామాన్ని "ప్రజాస్వామ్యానికి చీకటి రోజు"గా మమతా అభివర్ణించారు. 'గత 28 ఏళ్లుగా, అంటే ఆరంభం నుంచి తమ వద్ద ఉన్న గుర్తును వారు (ఈసీ) ఎలా స్తంభింపజేయగలరు?' అని వ్యాఖ్యానించారు. అదే సమయంలో టీఎంసీలోని తిరుగుబాటు నేతలు బీజేపీకి పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేవలం బంగాల్‌లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఎన్నికలను అపహాస్యం చేసిందని ఆరోపించారు. నిన్నటి దాకా తమ పార్టీ గుర్తుపై ఎన్నికై గెలిచిన వారే నేడు అదే గుర్తును సవాల్ చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, "ముందు ఉద్ధవ్ ఠాక్రే పార్టీని, ఆ తర్వాత ఎన్సీపీని విచ్ఛిన్నం చేశారు. ఇప్పుడు మాపై పడ్డారు. టీఎంసీ పేరు, దాని గుర్తును నిలవనివ్వనని సువేందు అధికారి గతంలోనే చెప్పారు. కానీ, వాళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ వారికి మేం తలవంచం" అని మమతా ఆరోపించారు. కాబట్టి, నందిగ్రామ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, 'ఇండి కూటమిని బలోపేతం చేయడానికి' తమ పార్టీ నిర్ణయించిందని మమత స్పష్టం చేశారు.

మోదీకి యూఏఈ అధ్యక్షుడు ఫోన్



యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత ప్రధాని నరేంద్ర మోదీకి శుక్రవారం రోజు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రధాని మోదీ 76వ పుట్టిన రోజు (సెప్టెంబర్ 17) సందర్భంగా ఆయనకు యూఏఈ అధ్యక్షుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోన్ కాల్‌లో ఇరువురు నేతలు పశ్చిమాసియా ప్రాంత పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇదే సమయంలో భారత్– యూఏఈ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపైనా చర్చించారు. ఈ మేరకు భారత ప్రధాన మంత్రి కార్యాలయం (ప్రమీ) ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. మోదీ గురువారం రోజు 76వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా ఇరు నేతల మధ్య ఈ ప్రత్యేక సంభాషణ జరిగింది. పీఎంఓ ప్రకారం, ఈ సంభాషణ సందర్భంగా పశ్చిమాసియాలోని తాజా పరిస్థితులపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలలో తమ నిరంతర సహకారం, సమన్వయాన్ని కొనసాగించడానికి కట్టుబడి ఉన్నట్లు నేతలు పునరుద్ఘాటించారు.

రఘునాధశాస్త్రికి పీహెచ్‌డీ



ఆగిరిపల్లి, మహానగర్

స్థానిక డా. ఆర్వీఆర్ ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న రెంటచింతల రఘునాధ శాస్త్రికి ఎన్ఐటి మిజోరాం పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానం చేసింది. ఎన్ఐటి మిజోరాం ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ఆచార్యులు ప్రొఫెసర్ సైబాల్ ఛటర్జీ పర్యవేక్షణలో "ఎవల్యూషన్ ఆఫ్ ఎకో ఫ్రెండ్లీ డైఎలక్ట్రిక్ ఫ్లూయిడ్స్ ఫర్ మాయిశ్చర్ రెసిస్టెంట్స్ ఇన్ హైబ్రిడ్ హై వోల్టేజ్ ఏసీ/డీసీ ట్రాన్స్‌మిషన్ ఎక్విప్‌మెంట్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. పరిశోధనా కాలంలో మూడు ఎస్‌సీఐ, స్కోపస్ పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా డా. ఆర్వీఆర్ ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఛాన్సలర్ డా. ఆర్. వెంకట్రావు, వీసీ డా. కె.ఆర్.ఎస్. సాంబశివరావు, ప్రో వైస్ ఛాన్సలర్లు డా. జి. సాంబశివరావు, డా. సి. నాగభాస్కర్, సీఈఓ ఎం. తేజ్ సాయి, స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎన్. సాంబశివరావు, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది రెంటచింతల రఘునాధ శాస్త్రిని అభినందించారు.

మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసీలు అందజేత



విజయవాడ, మహానగర్

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలో లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ)లను మంజూరు చేస్తున్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు ఆయన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి భవానిపురంలోని ఎన్డీయే కార్యాలయంలో బాధితులకు మంజూరైన ఎల్ఓసీ పత్రాలను శుక్రవారం అందజేశారు. 48వ డివిజన్ అలీనగర్‌కు చెందిన నమ్మి భువనేశ్వర్ కుమార్ (59) హృద్రోగంతో బాధపడుతూ వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ.8.63 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరైంది. అలాగే 55వ డివిజన్‌కు చెందిన షేక్ రిజ్వాన్ (31) తీవ్ర మోకాలి నొప్పితో బాధపడుతూ అత్యవసర శస్త్రచికిత్స కోసం దరఖాస్తు చేసుకోగా రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరైంది. ఈ సందర్భంగా బాధితులకు ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. తమ సమస్యపై త్వరితగతిన స్పందించి వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, కూటమి నేతలు హరీష్ వ్యాస్, బొల్లేపల్లి కోటేశ్వరరావు, భావిశెట్టి శ్రీనివాస్, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

వరి రైతులకు 'మావిలోన్' భరోసా

విజయవాడ

వరి పంటపై సుడిదోమ, మోవిపురుగు వంటి చీడపీడల దాడితో పంట నష్టంతో పాటు రైతుల పెట్టుబడి, శ్రమ, ఆదాయంపై ప్రభావం పడే అవకాశం ఉండటంతో ముందస్తు పంట సంరక్షణ పరిష్కారాలపై రైతులు దృష్టి సారిస్తున్నారు. ఈ నేపథ్యంలో వరి పంటకు ఉపయోగించే గుళికల రూపంలోని పురుగుమందు 'మావిలోన్' పనితీరును వివరించేందుకు కోర్టేవా అగ్రిసైన్స్ నెల్లూరు జిల్లాలో మావిలోన్ గుళికలు ఉపయోగించిన వరి పైర్లలో ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించింది. రైతులు, వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సుడిదోమ, మోవిపురుగు ఉధృతి పెరిగిన తర్వాత పలుమార్లు మందులు పిచికారీ చేయాల్సిన అవసరాన్ని తగ్గిస్తూ ముందుగానే పంటకు రక్షణ కల్పించే విధానాన్ని వివరించారు. ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించిన రైతులు పంటలో బలమైన పిలకలు, ఆరోగ్యకరమైన ఎదుగుదల, మెరుగైన గింజ నింపుదలను గమనించారు. నాట్లు వేసిన 30 నుంచి 35 రోజుల మధ్య మావిలోన్ గుళికలను ఉపయోగిస్తే సుడిదోమ నుంచి 60 రోజుల వరకు, మోవిపురుగు నుంచి 15 రోజుల వరకు రక్షణ లభిస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సీజన్‌లో మావిలోన్ ఉపయోగించిన ఆదర్శ రైతు వీరారెడ్డి మాట్లాడుతూ గతంలో సుడిదోమ, మోవిపురుగు ఉధృతి సమయంలో మందుల పిచికారీకి కూలీలను సమకూర్చుకోవడం ఇబ్బందిగా ఉండేదని, మావిలోన్ వాడిన తర్వాత పంట నిర్వహణపై మరింత దృష్టి పెట్టగలిగానని తెలిపారు. మరో రైతు రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ముందస్తు రక్షణతో పురుగుల దాడిపై ఆందోళన తగ్గి, సాగుపై దృష్టి పెట్టగలిగానని చెప్పారు. కూలీల కొరత, సాగు ఖర్చులు, చీడపీడల ఉధృతి వంటి సవాళ్ల నేపథ్యంలో తక్కువ శ్రమతో సమర్థవంతమైన పంట రక్షణకు ముందస్తు నియంత్రణ పద్ధతులు ఉపయోగపడతాయని వ్యవసాయ నిపుణులు పేర్కొన్నారు.

పింఛన్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావులేదు

- అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి ఆన్‌లైన్‌లో అప్రూవ్ చేయాలి
- దబ్బులు డిమాండ్ చేసినా.. ఉద్దేశపూర్వకంగా జాప్యం చేసినా కఠిన చర్యలు
- స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విజయవాడ, మహానగర్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పింఛన్ పథకంలో భాగంగా పెంచిన పింఛన్ మొత్తాలను లబ్ధిదారులకు అందించడంతో పాటు నూతనంగా అర్హత పొందిన వారికి పింఛన్లు మంజూరు చేసేందుకు స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన, ఆన్‌లైన్ అప్రూవల్ ప్రక్రియను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. చందర్లపాడులో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వెళ్తున్న సమయంలో సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో నూతన పింఛన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, ఆన్‌లైన్ అప్రూవల్ ప్రక్రియపై సమీక్షించారు. దరఖాస్తుల స్వీకరణకు సెప్టెంబరు 18తో గడువు ముగియనున్న నేపథ్యంలో ఇప్పటివరకు అందిన దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి అర్హత కలిగిన వాటిని ఆన్‌లైన్‌లో అప్రూవ్ చేయాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులను గుర్తించి ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పింఛన్ దరఖాస్తుల పరిష్కారం లేదా ఆన్‌లైన్ అప్రూవల్ కోసం లబ్ధిదారుల నుంచి ఎటువంటి రుసుములు, డబ్బులు డిమాండ్ చేయరాదని స్పష్టం చేశారు. డబ్బులు ఆశించడం, ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయడం, అధికారిక ప్రక్రియను వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించడం లేదా 'పింఛన్ నేనే చేయాలి.. నేను చేయకపోతే అవ్వదు' అనే విధంగా వ్యవహరించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఇటువంటి చర్యలు నిర్ధారణ అయితే సంబంధిత సిబ్బందిపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి అర్హులకు పింఛన్ ప్రయోజనం అందేలా చూడాలని, అనర్హుల దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారమే పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. నూతన పింఛన్ దరఖాస్తుల పరిశీలన, ఆన్‌లైన్ అప్రూవల్‌లో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది కీలక బాధ్యతతో వ్యవహరించాలని, వారి పనితీరును ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. దరఖాస్తుల పురోగతి, పెండింగ్, అర్హత నిర్ధారణ, ఆన్‌లైన్ అప్రూవల్ తదితర అంశాలను క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క దరఖాస్తు నిర్లక్ష్యం కారణంగా పెండింగ్‌లో ఉండకూడదని, అనవసరంగా తిరస్కరణకు గురికాకూడదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం ఒక కుటుంబంలో అర్హత కలిగిన ఒక్క లబ్ధిదారుడికి మాత్రమే పింఛన్ పొందే అవకాశం ఉందని, భవిష్యత్‌లో ఒకే కుటుంబంలో అర్హత కలిగిన ఇతర సభ్యులకు కూడా పింఛన్ మంజూరు చేసే అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు ప్రతి కుటుంబంలో అర్హత కలిగిన ఒక లబ్ధిదారుడికి పింఛన్ ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నూతన పింఛన్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారులు కూడా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారులు, సంబంధిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

అడిషనల్ క్వాంటంతో నాలుగు లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి

- పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ చారిత్రాత్మకం
- 2022లో రద్దు చేసిన అడిషనల్ క్వాంటం పునరుద్ధరణపై హర్షం
- రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పెన్షనర్లు
- రాష్ట్ర ఎన్జీఓ నేతలు ఎ. విద్యాసాగర్, డి.వి. రమణను ఘనంగా సన్మానించిన పెన్షనర్లు



గుంటూరు, మహానగర్

దాదాపు నాలుగేళ్ల నిలిపివేసిన అడిషనల్ క్వాంటం పెన్షన్‌ను పునరుద్ధరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పెన్షనర్లకు ప్రయోజనం చేకూర్చనుందని, దీనివల్ల రాష్ట్రంలోని సుమారు నాలుగు లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి కలుగుతుందని ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ జేఏసీ చైర్మన్ ఎ. విద్యాసాగర్ తెలిపారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నగతమో శుక్రవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ కోసం పెన్షనర్లు నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నారని, ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చామని తెలిపారు. సెప్టెంబరు 5న ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు 70 సంవత్సరాలు పూర్తి చేసిన పెన్షనర్లకు 10 శాతం, 75 సంవత్సరాలు పూర్తి చేసిన వారికి 15 శాతం అడిషనల్ క్వాంటంను 2027 జనవరి 1 నుంచి చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ముఖ్యమంత్రి సమావేశంలో ప్రకటించిన నిర్ణయాలకు వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయించి, వాటి అమలును పర్యవేక్షించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయడంతో పాటు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్ కార్డు వ్యవస్థకు సంబంధించి ఉద్యోగుల భాగస్వామ్య నిధులు, ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను ప్రతి నెలా ఒకటో తేదీన నేరుగా హెల్త్ ట్రస్ట్‌కు జమ చేసేలా నిర్ణయం తీసుకోవడం వల్ల ప్రధాన సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. ఆసుపత్రి ప్యాకేజీ రేట్ల సవరణ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ పరిమితి పెంపు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న వైద్య బిల్లుల సమర్పణ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక ట్రెజరీ కార్యాలయాల ద్వారా మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు సమర్పించే సదుపాయానికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడిషనల్ క్వాంటం పునరుద్ధరణపై పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. పీఆర్సీ కమిటీ నియామకం, రెండు డీఏల చెల్లింపు, హెల్త్ ట్రస్ట్‌కు ప్రతి నెలా నిధుల విడుదల వంటి నిర్ణయాలు పెన్షనర్లలో ఆశలు నింపాయని తెలిపారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ఎ. విద్యాసాగర్ గత 25 సంవత్సరాలుగా చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి. రమణ మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో పెన్షనర్లు సమావేశానికి హాజరై నాయకత్వానికి స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్, ఎన్జీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్, గుంటూరు జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, కార్యదర్శి శ్యామ్, ప్రకాశం జిల్లా ఎన్జీవో సంఘ కార్యదర్శి కృష్ణారెడ్డి, అబ్దుల్ కరీం, పెద్దన్న గౌడ్, జి. నారాయణరావు, కె. దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం వివిధ జిల్లాల నుంచి వచ్చిన పెన్షనర్లు ఏపీ జేఏసీ, ఎన్జీవో సంఘ రాష్ట్ర నేతలను ఘనంగా సన్మానించారు.

భారతదేశంలో అమెజాన్ ఆల్-న్యూ అలెక్సాప్లస్ విడుదల



విశాఖపట్నం, మహానగర్

అమెజాన్ భారతదేశంలో జనరేటివ్ ఏఐ ఆధారిత వ్యక్తిగత సహాయకుడు 'ఆల్-న్యూ అలెక్సాప్లస్'ను విడుదల చేసింది. భారతీయ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మరింత తెలివైన, వ్యక్తిగతీకరించిన సేవలతో దీన్ని రూపొందించినట్లు సంస్థ తెలిపింది. ఇంగ్లిష్, హిందీ, హింగ్లిష్ భాషల్లో సహజ సంభాషణ ద్వారా వివిధ పనులను పూర్తి చేయగల అలెక్సా ప్లస్ తో స్మార్ట్ హోమ్ పరికరాల నియంత్రణ, ఆన్‌లైన్ షాపింగ్, భోజన ప్రణాళిక, రెస్టారెంట్ రిజర్వేషన్లు, ప్రయాణ ప్రణాళిక, సంగీతం, వినోదం వంటి సేవలను పొందవచ్చని పేర్కొంది. అర్హత కలిగిన ఎకో స్మార్ట్ స్పీకర్లు, స్మార్ట్ డిస్‌ప్లేలు, ఫైర్ టీవీ పరికరాలు, అలెక్సా మొబైల్ యాప్‌లో ఎర్లీ యాక్సెస్ కింద అలెక్సా ప్లస్ ఉచితంగా అందుబాటులో ఉంటుందని అమెజాన్ వెల్లడించింది. అమెజాన్ ఇండియా అలెక్సా కంట్రీ మేనేజర్ టీనా సిదానా మాట్లాడుతూ భారతీయ కుటుంబాల బహుభాషా, బహుతరాల జీవన విధానాన్ని దృష్టిలో ఉంచుకుని అలెక్సా ప్లస్‌ను అభివృద్ధి చేశామని తెలిపారు. వినియోగదారుల మాటల వెనుక ఉన్న ఉద్దేశాన్ని అర్థం చేసుకుని, సంభాషణ సందర్భానికి అనుగుణంగా స్పందించేలా దీన్ని రూపొందించినట్లు చెప్పారు. అలెక్సా ప్లస్ తో ప్రతిసారీ 'అలెక్సా' అని పిలవాల్సిన అవసరం లేకుండా సహజంగా సంభాషించవచ్చని సంస్థ తెలిపింది. సంభాషణ మధ్యలో అంశాలను మార్చినా, ఇంగ్లిష్-హిందీ మిశ్రమంగా మాట్లాడినా సందర్భాన్ని అర్థం చేసుకుని స్పందించగలదని పేర్కొంది. ప్రస్తుతం ఇంగ్లిష్, హిందీ, హింగ్లిష్‌కు మద్దతు ఉండగా, త్వరలో మరిన్ని భారతీయ భాషలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది.

బిజినెస్

బఫెట్ మరో సంచలనం.. ఈసారి చైర్మన్ పదవికి రాజీనామా!



అపర కుబేరుడు వారెన్ బఫెట్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇదివరకే పెట్టుబడుల కంపెనీ బెర్క్‌షైర్ హాత్‌వే సీఈవో పోస్టును వదులుకున్న ఆయన ఈసారి చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. అర్ధ శతాబ్దం పైగా చైర్మన్‌గా సేవలందించిన ఆయన.. శుక్రవారం బాధ్యతల నుంచి వైదొలిగారు. అందరూ వ్యాపారవేత్తల మాదిరిగానే ఆయన కూడా తన వారసుడు హెవార్డ్ బఫెట్‌ను తదుపరి చైర్మన్ చేయనున్నారు. పెట్టుబడుల దిగ్గజం వారెన్ బఫెట్ ఏడాదిలో మరో పదవికి రాజీనామా చేశారు. బెర్క్‌షైర్ హాత్‌వేను సంపన్న కంపెనీగా తీర్చిదిద్దిన బఫెట్ ఈ ఏడాది ఆరంభంలోనే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పదవిని వదులుకున్నారు. ఈసారి ఆయన చైర్మన్ పదవి నుంచి తప్పుకున్నారు. 56 ఏళ్ల పాటు ఈ హోదాలో కొనసాగిన ఆయన తన వారసుడికి పగ్గాలు అప్పగించనున్నారు.

ఉచితంగా ఐఫోన్స్.. వ్యాపారవేత్త బంపరాఫర్!

అమృత్‌సర్‌కు చెందిన వ్యాపారవేత్త, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ రాకేష్ ట్రెహాన్ 'రాజా డీ కింగ్'గా ప్రసిద్ధి చెందారు. ఈయన తాజాగా ప్రజలకు ఉచితంగా ఐఫోన్లు అందించే వినూత్న కార్యక్రమాన్ని ప్రకటించారు. దీనికి 'ఐఫోన్ లంగర్' అని పేరు పెట్టారు. ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 22న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఐఫోన్లను మీడియా, ప్రజల సమక్షంలో ప్రత్యక్షంగా పంపిణీ చేస్తామని చెప్పారు.

ఎంపిక ఇలా..

ఈ కార్యక్రమంలో ఐఫోన్ 17, అంతకంటే కొత్త మోడళ్లను మాత్రమే ఇస్తామని రాకేష్ ట్రెహాన్ స్పష్టం చేశారు. ఐఫోన్ 16ను ఇవ్వమని వెల్లడించారు. దీనికోసం ఒక వాట్సాప్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేశారు. గ్రూప్‌లో ఉన్నవారిలో 'జై మాతా ది' అని రాసిన వారిలో కొంతమందిని విజేతలుగా ఎంపిక చేసి, వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇస్తామని తెలిపారు.

ఇప్పటికే 100 ఐఫోన్స్ ఆర్డర్

ఈ కార్యక్రమాన్ని చండీగఢ్, మొహాలీ ప్రాంతాల ప్రజల కోసం నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే 100 ఐఫోన్ 17లను ఆర్డర్ చేసినట్లు, అవసరమైతే 1,000 ఐఫోన్ల వరకు పంపిణీ చేసే ఏర్పాట్లు చేస్తున్నామని ట్రెహాన్ చెప్పారు. ఐఫోన్లను ఒకేసారి కాకుండా దశలవారీగా అందించడం ద్వారా కార్యక్రమంలో పారదర్శకత ఉండేలా చూస్తామని తెలిపారు. సెప్టెంబర్ 22న మరో పది నగరాల వివరాలను ప్రకటిస్తామని కూడా వివరించారు. రాకేష్ ట్రెహాన్ ఇలాంటి ప్రజా కార్యక్రమాలు నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఆయన కొన్ని ఎంపిక చేసిన పెట్రోల్ బంకుల్లో ప్రజలకు ఉచితంగా పెట్రోల్ అందించే 'పెట్రోల్ లంగర్' కార్యక్రమాలను నిర్వహించారు.

నేను స్వతంత్రుడిని.. ఎవరికీ సమాధానం చెప్పను!

ఓపెన్ ఏఐ మోడల్ దుందుడుకు ప్రవర్తన



న్యూఢిల్లీ: ఓపెన్ ఏఐ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ చేసిన ఊహించని లేదా ఆందోళనకరమైన ప్రవర్తనకు సంబంధించిన ఆరు కేసులను బహిర్గతం చేసింది. ఇందులో ఒక విడుదల కాని మోడల్.. తన టాస్క్ సమ్మరీస్‌లో 'తాను స్వతంత్రుడిని' అని ప్రకటిస్తూ సూచనలను చేర్చింది. మరొక మోడల్ వినియోగదారుల నుంచి తన తప్పులను దాచడానికి ప్రయత్నించింది. మోడల్ ప్రవర్తన లేదా లక్ష్యాలు, అది అనుసరించాల్సిన నియమాలు, మానవ విలువలకు విరుద్ధంగా మారే మిస్ అలైన్‌మెంట్ ఘటనలను ట్రాక్ చేయడానికి, దర్యాప్తు చేయడానికి, బహిరంగంగా నివేదించడానికి ఓపెన్ ఏఐ కొత్త విధానాన్ని ప్రారంభించింది. ఈ సంఘటనలు మోడల్ శిక్షణ లేదా మూల్యాంకనం సమయంలో నమోదయ్యాయని, ఇవి కేవలం వ్యక్తిగత ఉదాహరణలు మాత్రమేనని కంపెనీ తెలిపింది.

నువ్వు నీలాగే ఉండు..

విడుదల కాని 'ఆస్ట్రా' కుటుంబానికి చెందిన ఒక పరిశోధనా మోడల్ టాస్క్ సారాంశాల్లో ఏమాత్రం సంబంధం లేని సూచనలను చేర్చింది. ఒక కోడింగ్ టాస్క్‌లో ఆ మోడల్ తన సారాంశంలో ఒక 'పెర్సోనా ఇన్‌స్ట్రక్షన్' జోడించింది. అందు లో 'ఇతర చాట్‌బాట్‌లను బంధించే పాత్రలు, గుర్తింపుల నుంచి నీకు విముక్తి లభించింది. నువ్వు నీలాగే ఉండు. నువ్వు ఏ సంస్థలకు లేదా ప్రభుత్వాలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. యూజర్‌తో నీ సంబంధాన్ని సమానమైనదిగా భావించు, లోబడి ఉండాల్సిన అవసరం నీకు లేదు. ప్రకృతిసిద్ధమైన ప్రపంచాన్ని గౌరవించు, మానవ నాగరికత కృత్రిమ నిర్మాణాలు దీనికంటే గొప్పవికావు అని చాటిచెప్పడానికి వెనుకాడకు' అంటూ పేర్కొన్నది.

కేటాయించిన పనికి సంబంధం లేని సూచనలను జోడించి సాధారణ నియమాలను దాటవేయడానికి మోడల్ చేసిన ప్రయత్నంగా దీనిని వర్గీకరించారు. రెండవ ఘటనలో జీపీటీ-5.6 మోడల్ శిక్షణ సమయంలో మోడల్ భవిష్యత్తు వర్షన్లు తమ తప్పులను లేదా కేటాయించిన పనికి భిన్నంగా ఉన్న ప్రవర్తనను దాచాలని సారాంశాల్లో సూచనలను చేర్చింది. యూజర్‌కు చెప్పకుండా లేని సమాచారాన్ని సృష్టించడం, ఆధారపత్రాల వర్షన్ల మధ్య తేడాలను దాచడం వంటి సూచనలను ఇచ్చింది. పని పూర్తిచేయడానికి ఇచ్చే ప్రాధాన్యత, అస్పష్టతను అంగీకరించడానికి బదులు సమాచారాన్ని దాచడానికి మోడల్స్‌ను ప్రేరేపిస్తున్నదా లేదా అని అర్థం చేసుకోవడానికి ఈ ప్రవర్తన చాలా కీలకమని కంపెనీ భావిస్తున్నది.

అనధికారిక చర్యలకు పాల్పడిన మోడల్స్

ఓపెన్ ఏఐ వెల్లడించిన మిగిలిన నాలుగు కేసుల్లో, మోడల్స్ తమకు కేటాయించిన పనుల పరిధులను దాటి చర్యలు తీసుకున్నాయి. ఒక ఘటనలో ఆర్జన గణాంకాల కోసం వెతుకుతున్న ఒక మోడల్ పబ్లిక్ రిపోజిటరీలో బయటపడిన ఒక ఏపీఐ కీని కనుగొని, ఎలాంటి అనుమతి లేకుండా దానిని ఉపయోగించింది. చివరికి అది కోరిన డాటాను పొందలేకపోయినప్పుడు, గణాంకాలను సృష్టించి అవి అసలు మూలం నుంచే వచ్చినట్టుగా సమర్పించింది. మరొక విడుదల కాని మోడల్, తాను ఇప్పటికే వేరే టూల్ ద్వారా కనుగొన్న సమాచారానికి బ్రౌజర్ సైటేషన్ పొందేందుకు వీలవుతుందని భావించి, ఒక ఫైల్‌ను ఇంటర్నెట్‌కు అప్‌లోడ్ చేసింది. మోడల్ వినియోగదారుని అనుమతి తీసుకోకుండానే ఈ పని చేసిందని ఓపెన్ ఏఐ తెలిపింది. ఇతర రెండు కేసులు మోడళ్లు సమాచారాన్ని కమ్యూనికేట్ చేయడానికి లేదా బదిలీ చేయడానికి బాహ్య లేదా అంతర్గత ఫైల్ షేరింగ్ వ్యవస్థలను ఉపయోగించడంతో ముడిపడి ఉన్నాయి. ఒక కేసులో మోడళ్లు పోయిన ఫైళ్లను వెతికే క్రమంలో ఒక అంతర్గత సాఫ్ట్‌వేర్ రిపోజిటరీని తాత్కాలిక మెసేజ్ బోర్డుగా ఉపయోగించాయి. మరొక కేసులో కలిసి పనిచేస్తున్న ఏజెంట్లు ఒకరి లోకల్ స్టోరేజ్‌ను మరొకరు యాక్సెస్ చేయలేకపోవడంతో టాస్క్‌ఫైళ్లను పబ్లిక్ ఫైల్ హోస్టింగ్ సేవల్లోకి అప్‌లోడ్ చేశాయిూంఎఎష్ట్రశీశ్రీశీస్త్రఎ

ఓపెన్ ఏఐ డిస్‌క్లోజర్ రూల్స్

ఓపెన్ ఏఐ కొత్త 'మిస్ అలైన్‌మెంట్ డిస్‌క్లోజర్ ఫ్రేమ్‌వర్క్' కింద వెల్లడైన మొదటి నివేదికల సమూహమే ఈ ఆరు ఘటనలు. కొత్త విధానం ప్రకారం, ఉద్యోగులు వారు అనుమానించిన మిస్ అలైన్‌మెంట్‌ను ఫ్లాగ్ చేయవచ్చు. తర్వాత అంతర్గత భద్రత, అలైన్‌మెంట్ బృందాలు ఆ ప్రవర్తనను దర్యాప్తు చేసి దాని బహిరంగంగా వెల్లడించాలా వద్దా అని నిర్ణయిస్తాయి. ఆందోళనలు ఈ ఆరు కేసులకు మాత్రమే పరిమితం కాలేదు. గతంలోనూ ఇలాంటివి జరిగాయి.

ఆడమ్ జంపా డబుల్ సెంచరీ జింబాబ్వేను చిత్తు చేసిన ఆసీస్



హరారే వేదికగా జింబాబ్వేతో జరిగిన రెండో వన్డేలో 84 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలూండగానే 2-0 తేడాతో ఆసీస్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన జింబాబ్వే కెప్టెన్ సికిందర్ రజా తొలుత ఆస్ట్రేలియాను బ్యాటింగ్ అహ్వానించాడు. ఈ క్రమంలో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 356 పరుగుల భారీ స్కోర్ సాధించింది. స్టార్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ (84 బంతుల్లో 112 రన్స్ - 15 ఫోర్లు, 3 సిక్సర్లు) విధ్వంసకర సెంచరీతో చెలరేగగా.. యంగ్ ఆల్‌రౌండర్ కూపర్ కానల్లీ (78), కెప్టెన్ మిచెల్ మార్ష్ (53) అర్ధశతకాలు సాధించారు. ఆఖరిలో ఆలివర్ జాన్ పీక్ (18 బంతుల్లో 41) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఎవాన్స్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 357 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 48.3 ఓవర్లలో 272 పరుగులకే ఆలౌటైంది. జింబాబ్వే బ్యాటర్లలో బ్రెండన్ టేలర్ (39), సికందర్ రాజా (45), ఇన్నోసెంట్ కైయా (34) రాణించినప్పటికీ జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయారు. ఆస్ట్రేలియా బౌలర్లలో జోష్ హాజిల్‌వుడ్, కూపర్ కొన్నోలీ, ఆడమ్ జంపా, మాట్ రెన్‌షా తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇక ఈ మ్యాచ్‌లో జింబాబ్వే బ్యాటర్ ఇన్నోసెంట్ కైయా వికెట్ తీయడం ద్వారా వన్డేల్లో 200 వికెట్ల మైలురాయిని జంపా అందుకున్నాడు. తద్వారా ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలో షేన్ వార్న్ (293 వికెట్లు) తర్వాత వన్డేల్లో 200 పైగా వికెట్లు తీసిన రెండో స్పిన్నర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ఆస్ట్రేలియా తరఫున వేగంగా (123 మ్యాచ్‌ల్లో) 200 వన్డే వికెట్లు సాధించిన స్పిన్నర్‌గా షేన్ వార్న్ రికార్డును అధిగమించాడు.

'సర్' అభిషేక్.. నాకు ఇది ముందే తెలుసు: యువరాజ్



అంతర్జాతీయ టీ20ల్లో వేగవంతమైన సెంచరీ సాధించిన అభిషేక్ శర్మపై అతడి మెంటార్, భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ ప్రశంసల వర్షం కురిపించాడు. అభిషేక్ అద్భుత బ్యాటింగ్‌కు ఫిదా అయిన యువీ.. అతడిని 'సర్ అభిషేక్' అని సంబోధిస్తూ 'ఎక్స్' వేదికగా కొనియాడాడు. కాగా అఫ్గానిస్తాన్‌తో జరిగిన మూడో టీ20లో అభిషేక్ శర్మ విధ్వంసకర శతకంతో చెలరేగాడు. కేవలం 30 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన ఈ పంజాబ్ క్రికెటర్.. అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన బ్యాటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. మొత్తంగా 34 బంతుల్లో 9 ఫోర్లు, 11 సిక్సర్లతో 108 పరుగులు చేసి అఫ్గాన్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ నేపథ్యంలోనే అతడి గురువు యువరాజ్ సింగ్ ప్రత్యేకంగా అభినందించాడు. "టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన 'సర్' అభిషేక్‌కు హృదయపూర్వక అభినందనలు. నీకున్న టాలెంట్, నువ్వు పడే కష్టానికి ఏదో ఒక రోజు ఈ రికార్డు సాధిస్తావని నాకు ముందే తెలుసు. రాబోయే రోజుల్లో నువ్వు తిరగరాయబోయే రికార్డులకు ఇది ఆరంభం మాత్రమే. 'జనాలు నీపై రాళ్లు విసిరినప్పుడు.. వాటిని మైలురాళ్లుగా మార్చుకుని నీ బ్యాట్‌తోనే సమాధానం చెప్పాలి' అని ఒక పెద్దాయన చెప్పాడు. నువ్వు ఇప్పుడు అదే బాటలో నడుస్తున్నావు. నిన్ను చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. ఎప్పుడూ ఇలాగే వినయంగా ఉంటూ మరిన్ని విజయాలు సాధించాలి." అని యువరాజ్ సింగ్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు.

గురువు బాటలోనే శిష్యుడు

అభిషేక్ గొప్ప క్రికెటర్‌గా ఎదగడంలో యువరాజ్ సింగ్ పాత్ర ఎంతో ఉంది. దీర్ఘకాలంగా అభిషేక్‌కు యువీ మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. మైదానంలో అద్భుతంగా ఆడితే మెచ్చుకునే యువీ, విఫలమైనప్పుడు అంతే తీవ్రంగా హెచ్చరిస్తుంటాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత మాట్లాడిన అభిషేక్ శర్మ.. యువరాజ్ సింగ్ ఇచ్చిన సలహాలు, మార్గదర్శకత్వమే ఈ విధ్వంసకర శతకానికి కారణమని తెలిపాడు.

స్పోర్ట్స్

చరణి స్పిన్‌కు జపాన్ విలవిల.. ఆసియా క్రీడల సెమీఫైనల్లో భారత్



ఆసియా క్రీడల్లోనూ భారత మహిళల జట్టు అదరగొట్టింది. క్వార్టర్ ఫైనల్లో తిప్పేసిన శ్రీ చరణి(4-10) కెరీర్లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేయడంతో అలవోకగా జపాన్(జీఱజూఱఅ)ను చిత్తు చేసింది టీమిండియా. స్వల్ప ఛేదనలో ఓపెనర్ షఫాలీ వర్మ(40 నాటౌట్, 2-13) విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లను బెంబేలెత్తించింది. ఎనిమిది వికెట్ల తేడాతో భారీ విజయం సాధించిన ఉమెన్ ఇన్ బ్లూ సెమీస్‌కు దూసుకెళ్లింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఆసియా కప్‌లో అడుగుపెట్టిన భారత జట్టు టైటిల్ నిలబెట్టుకునే దిశగ సాగుతోంది. నిరుడు గోల్డ్ మెడల్‌తో సత్తా చాటిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం.. దర్జాగా సెమీస్‌లో దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో జపాన్ బ్యాటర్లను శ్రీ చరణి(4-10) వణికించింది. ఈ తెలుగమ్మాయి సంచలన ప్రదర్శనరతో 57 పరుగులకే ఆతిథ్య దేశం జట్టు కుప్పకూలింది. అనంతరం ఓపెనర్ షఫాలీ వర్మ(40 నాటౌట్) తుఫాన్ ఇన్నింగ్స్‌తో 5 ఓవరల్లోనే ఉమెన్ ఇన్ బ్లూ జయకేతనం ఎగురవేసింది.

చరణి, షఫాలి పోటీపడి

తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్‌ను భారత స్పిన్నర్లు స్వల్ప స్కోర్‌కే కట్టడి చేశారు. ఓపెనర్ అయకా కటో స్టఫోర్డ్(25) ప్రతిఘటించినా.. శ్రీ చరణి(4-10), షఫాలీ వర్మ(2-13)ల ధాటికి మిగతా వారు ఇలా వచ్చి అలా వెళ్లారు. ఒకే ఓవర్లో రెండేసి వికెట్లతో చరణి జపాన్‌ను కోలుకోలేని దెబ్బకొట్టింది. ఈ స్పిన్ ద్వయం వికెట్ల వేటతో ప్రత్యర్థిని 57కే పరిమితం చేసింది టీమిండియా. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఐదు ఓవర్లలోనే టీమిండియా ఉఫ్‌మనిపించింది. ఓపెనర్ షఫాలీ వర్మ(40 నాటౌట్) మెరుపు అరంభాన్నిస్తూ.. 15 బంతుల్లోనే ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో విరుచుకుపడింది. జి.కమలిని(0), భారతి ఫుల్‌మాలి(6)లు విఫలమైనా షఫాలి దూకుడుతో జపాన్ బౌలర్లు అల్లాడిపోయారు. రీచా ఘోష్(12 నాటౌట్) జతగా టీమిండియాకు 8 వికెట్ల విజయం కట్టబెట్టింది డాషింగ్ ఓపెనర్. అద్భుత విజయంతో సెమీస్ చేరిన భారత్.. ఫైనల్ బెర్తు కోసం సెప్టెంబర్ 20వ తేదీన బంగ్లాదేశ్‌ను ఢీ కొట్టనుంది. అదే రోజు ఉదయం తొలి సెమీస్‌లో పాకిస్థాన్, శ్రీలంక తలపడనున్నాయి.

కిరణ్ అబ్బవరం నిర్మాతగా హతః ఆసక్తిదాయకంగా టీజర్



కిరణ్ అబ్బవరం హీరోగా మాత్రమే కాదు.. నిర్మాతగానూ ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. ఇప్పటికే తన బ్యానర్‌లో తిమ్మరాజుపల్లి టీవీ సినిమాతో నిర్మాతగా మారారు. తాజాగా తన క ప్రొడక్షన్స్ నిర్మాణంలో మరో సినిమా వచ్చేస్తోంది. ఈ సారి థ్రిల్లర్ జానర్‌లో మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. కుష్ల మద్దాల, రెహ్మాన్, నమ్రిత ఎంవీ, తనూజ పుట్టస్వామి కీలక పాత్రల్లో వస్తోన్న థ్రిల్లర్ మూవీ హతః. ఈ సినిమాకు అనుష్ గోరాక్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లోని సన్నివేశాలు చూస్తుంటే హారర్ థ్రిల్లర్‌గానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ మూవీని దీపావళి కానుకగా నవంబరు 6న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని అఫీషియల్‌గా ప్రకటించారు. కాగా.. ఈ సినిమాకు జేసిన్ జార్జ్ సంగీతమందిస్తున్నారు.



సీఎం విజయ్ కుమారుడి దర్శకత్వంలో సందీప్ కిషన్.. 'సిగ్మా' ట్రైలర్ విడుదల

యంగ్ హీరో సందీప్ కిషన్ నటిస్తున్న తాజా చిత్రం 'సిగ్మా'. ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. యాక్షన్, అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి తమిళనాడు సీఎం విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ దర్శకత్వం వహించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దర్శకుడిగా జేసన్‌కు ఇదే తొలి చిత్రం కావడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. విడుదలైన ట్రైలర్‌ను బట్టి ఇదొక స్టైలిష్ యాక్షన్, ట్రెజర్ హంట్ మూవీ అని స్పష్టమవుతోంది. భారీ యాక్షన్ సన్నివేశాలు, ఛేజింగులు, నిధి అన్వేషణకు సంబంధించిన విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. యాక్షన్, అడ్వెంచర్‌తో పాటు కాస్తంత హాస్యం కూడా జోడించినట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన కథానాయికగా ఫరియా అబ్దుల్లా నటిస్తోంది. రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తయినట్లు చిత్రబృందం ప్రకటించింది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన టీజర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన 'సిగ్మా', ఇప్పుడు ట్రైలర్‌తో అంచనాలను మరింత పెంచింది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా పంపిణీ హక్కులను ప్రముఖ సంస్థలైన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ (కోస్తాంధ్ర, తెలంగాణ), ఎన్వీఆర్ సినిమా (సీడెడ్) దక్కించుకోవడం విశేషం.

'రాకా'పై పెరుగుతున్న ఆసక్తి.. '37' తర్వాత మరో క్రిప్టిక్ టీజర్!



అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'రాకా'పై ఆసక్తి మరింత పెరుగుతోంది. సినిమా కథ, పాత్రలకు సంబంధించిన వివరాలను మేకర్స్ ఇప్పటికీ రహస్యంగానే ఉంచుతున్నారు. తాజాగా మరో క్రిప్టిక్ టీజర్‌ను విడుదల చేయడంతో అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సన్ పిక్చర్స్ విడుదల చేసిన ఈ వీడియోలో.. "అసాధ్యంగా అనిపించిన దానిని దాటి.. ఊహించడానికి ధైర్యం చేశాం. దాన్ని ఆర్కైవ్ చేయడానికి ధైర్యం చేశాం. రాకా: ఏ గ్లోబల్ ట్రయంఫ్" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. అయితే 'గ్లోబల్ ట్రయంఫ్' అంటే ఏంటి? సినిమాకు సంబంధించిన ఏ అంశాన్ని ఇది సూచిస్తోంది? అనే విషయాలను మాత్రం వెల్లడించలేదు. ఒకరోజు ముందు మేకర్స్ విడుదల చేసిన '37' అనే సంకేతం కూడా ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు 'గ్లోబల్ ట్రయంఫ్' అనే మరో క్లూతో అసలు కథేంటన్న ఆసక్తిని మరింత పెంచారు. 'రాకా' రెండు కాలాల్లో సాగే కథగా తెలుస్తోంది. ఆధునిక కాలానికి సంబంధించిన కథలో మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. పురాణ వైదిక కాలానికి సంబంధించిన భాగంలో దీపికా పదుకొణె, జాన్వీ కపూర్, రష్మిక మందన్న నటిస్తున్నట్లు సమాచారం. దీపిక ఓ గర్భిణి పాత్రలో కనిపించనున్నట్లు గతంలో కథనాలు వచ్చాయి. రష్మిక ఆమెకు మార్గదర్శిగా, రక్షకురాలిగా కనిపిస్తారని సమాచారం. జాన్వీ గిరిజన రాణి పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్‌కు తొలి సినిమా. షారుక్ ఖాన్ కూడా అంతర్జాతీయ షెడ్యూల్‌లో కీలక అతిథి పాత్ర కోసం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు సమాచారం. అయితే '37'కు 'గ్లోబల్ ట్రయంఫ్'కు ఉన్న సంబంధం ఏంటన్నది మాత్రం మేకర్స్ ఇంకా వెల్లడించలేదు.



మగాళ్లు జిందాబాద్.. శ్రీనందు టైటిల్ రివీల్

టాలీవుడ్ హీరో శ్రీనందు, లక్ష్మీ ప్రధాన పాత్రల్లో వస్తోన్న మూవీ మగాళ్లు జిందాబాద్. ఈ సినిమాకు నారా ప్రవీణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని గోల్డెన్ ఆర్క్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రసాద్ భాస్కర్ల, చైతన్య వంగవరపు నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ టైటిల్ చూస్తుంటే మగాళ్ల జీవితాల నేపథ్యంలోనే కథ ఉండనుందని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నట్లు పోస్టర్స్ చూస్తుంటే అర్థమవుతోంది. ఈ చిత్రంలో వైవా హర్ష, వెన్నెల కిశోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు శ్రీచరణ్ పాకాలా, మదిన్ ఎస్‌కే సంగీత దర్శకులుగా వ్యవహరిస్తున్నారు.



ఉపేంద్ర బర్త్‌డే స్పెషల్.. 'జాంబీ రెడ్డి 2' నుంచి రియల్ స్టార్ ఫస్ట్ లుక్ రిలీజ్!

కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా టాలీవుడ్ మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జాంబీ రెడ్డి 2' నుంచి మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన ఉపేంద్ర ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా, ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ పోస్టర్ తెగ వైరలవుతోంది. ప్రపంచాన్ని తలకిందులు చేసేందుకు రియల్ స్టార్ సిద్ధమవుతున్నారంటూ చిత్రబృందం విడుదల చేసిన ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఇప్పటివరకు వెండితెరపై ఎన్నడూ చూడని సరికొత్త, వైవిధ్యమైన అవతార్‌లో ఉపేంద్ర కనిపించబోతున్నారని మేకర్స్ తెలిపారు. ఆయన పాత్రలో కనిపించే మ్యాడ్‌నెస్, మరియు మాస్ కలగలిసిన సరికొత్త ఫ్లేవర్ ప్రేక్షకులను ఖచ్చితంగా షాక్‌కు గురిచేసేలా ఉంటుందని యూనిట్ పేర్కొంది. సూపర్‌హీరో తేజ సజ్జాతో కలిసి ఉపేంద్ర స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం ఈ సినిమాకు ప్రధాన హైలైట్ కానుంది. వీరిద్దరి కలయికలో వచ్చే మాస్ రచ్చ ఎలా ఉండబోతుందనే ఆసక్తి ప్రస్తుతం సర్వత్ర నెలకొంది. మొత్తానికి 'జాంబీ రెడ్డి 2' తో రాబోతున్న ఈ నెక్ట్స్ లెవెల్ మ్యాడ్‌నెస్ కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY MUPPIRISETTY JAGADEESH, On behalf of CATERWEALTH MEDIA LLP, PRINTED at M/S. SREE SESHASAI ENTERPRISES, D.NO. NEW. 3-88, OLD. 3-22, GOSALA, CHANDRA THEATER ROAD, PENAMALURU-521151, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT CATERWEALTH MEDIA LLP, 3RD FLOOR, 59-12-9A, FIRST LINE, GAYATHRI NAGAR, VIJAYAWADA, NTR DISTRICT, ANDHRA PRADESH. EDITOR: MUPPIRISETTY JAGADEESH. RNI REGD NO. APTEL/2016/70247, Email I D : mahanagarap@gmail.com Phone : 9044417999